PRGI Reg No -“APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....




ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 75, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, మంగళవారం - 05 - మే - 2026 , వెల రూ.5/-

- ★ తమిళనాడు ఎన్నికల్లో సంచలనం సృష్టిస్తున్న నటుడు విజయ్ పార్టీ
- ★ అధికారానికి చేరువలో తమిళగ వెట్రి కళగం (టీవీకే)
- ★ ఆరు దశాబ్దాల డీఎంకే, ఏఐఏడీఎంకేల పాలనకు ముగింపు
- ★ అధికార డీఎంకేకు ఊహించని భారీ పరాజయం
- ★ కొన్ని ప్రాంతాల్లో బలపడిన ఏఐఏడీఎంకే




వివరాలు 2లో..

# ద్రవిడ కోటను బద్దలుకొట్టిన విజయ్..



తమిళనాడు : తమిళనాడు రాజకీయాల్లో ఒక ఊహించని బ్లాక్‌బస్టర్... ఎవరూ అంచనా వేయని ఒక అద్భుతమైన స్క్రిప్ట్

తిరిగెళ్లే ఐడియానే లేదు.. ఐయామ్ కమింగ్’ – తన పొలిటికల్ కెరీర్‌పై హింట్ ఇస్తూ ‘జననాయగన్’ మూవీలో విజయ్ (ఎఅయిఖఎ) చెప్పిన డైలాగ్ ఇది. అన్నట్లుగానే తమిళనాడు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఈ దళపతి.. ఎంట్రీతోనే ప్రజలతో ‘విజిల్’ వేయించారు. ‘డ్యామ్ కట్టి నీటిని ఆపొచ్చు.. కానీ గాలిని ఆపలేరు’ అంటూ తొలి పరీక్షలోనే ‘మాస్టర్’ అనిపించుకున్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ.. ‘సర్కార్’గా మారారు. తమిళ రాజకీయాలపై తలైవా ‘బీస్ట్’ ఇది..!

ఆవిష్కృతమైంది. ఆరు దశాబ్దాలకు పైగా ద్రవిడ పార్టీల ఆధిపత్యంలో ఉన్న రాజకీయ చరిత్రను తిరగరాస్తూ, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) చారిత్రక విజయం దిశగా దూసుకెళుతోంది. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగి, అధికారాన్ని కైవసం చేసుకునే

## సర్’ పేరుతో భాజపా ఓట్లు దొంగిలించింది



బీజేపీ, కేంద్ర బలగాలపై తీవ్ర ఆరోపణలు చేసిన మమత

పులి పిల్లల్లా పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన దీదీ

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ చారిత్రక విజయం దిశగా దూసుకెళుతోంది. మిగతా.. 2లో



రూ.23,935.60 కోట్ల బడ్జెట్‌కు

## కేంద్రం ఆమోద ముద్ర

- తొలుత రూ.15 వేల కోట్ల వ్యయమే అంచనా.. ఇప్పుడు రూ.9 వేల కోట్ల మేర పెంపు
- మొత్తం నిడివి 161.518 కి.మీ.. 2 ప్యాకేజీలుగా పనులు
- ఆరు వరసల రోడ్డు.. 100 నుంచి 90 మీటర్ల వెడల్పునకు అలైన్‌మెంటు తగ్గింపు
- మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేయాలని ఎన్‌హెచ్‌ఏఐకి ఆదేశం

హైదరాబాద్: రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. భారీ జాప్యం తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ ఆధీనంలోని పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ అప్రైజల్ కమిటీ (పీపీపీఏసీ) ఉత్తర భాగం బడ్జెట్‌కు ఆమోదముద్ర వేసి, అనుమతులు మంజూరు చేసింది. మిగతా.. 2లో




- ★ గత రెండు దఫాల్లో సాధ్యంకాని విజయం ఈసారి కమలనాథుల వశమైంది
- ★ పశ్చిమబెంగాల్ లో అనుసరించిన పదునైన వ్యూహం ఈసారి పార్టీకి కచ్చితమైన ఫలితాన్ని తీసుకొచ్చింది
- ★ అమిత్ షా కనుసన్నల్లో పన్నా ప్రముఖ్ వ్యవస్థ

## 15 ఏళ్లుగా ఎదురులేకుండా బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీకి గట్టి షాక్

ఢిల్లీ: టీఎంసీ కంచుకోటను భాజపా బద్దలు కొట్టింది. 15 ఏళ్లుగా ఎదురులేకుండా బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీకి గట్టి షాకిచ్చింది. గత రెండు దఫాల్లో సాధ్యంకాని విజయం ఈసారి కమలనాథుల వశమైంది. పశ్చిమబెంగాల్ లో అనుసరించిన పదునైన వ్యూహం ఈసారి పార్టీకి కచ్చితమైన ఫలితాన్ని తీసుకొచ్చింది. భాజపా అగ్రనేత అమిత్‌షా అన్నీ తానై ఈ ఎన్నికల్లో పార్టీని నడిపించారు.

### ఎదురుదెబ్బలను విశ్లేషించుకొని..

2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అంచనాలను తలకిందులు చేస్తూ మమతా బెనర్జీ మిగతా.. 2లో



తెలుగురాష్ట్రాలపై

## భానుడి పంజా..!

మెండోరాలో అత్యధికంగా 46 డిగ్రీలు

వేసవి ఎండలతో రాష్ట్రం అగ్నిగుండంలా మండుతోంది. దీంతో ప్రజలు అధిక ఉష్ణోగ్రతలు, తీవ్ర ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో భానుడు దగదగలు మండిపోతున్నాయి. రెండురాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కడపలో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా రెంటచింతల, కర్నూలు, చిత్తూరులో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు హైదరాబాద్, నల్లగొండ, నిజమాబాద్, కరీంనగర్‌లలో 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఎండలు మండిపోతుండడంతో ప్రజలెవ్వరూ ఏదైనా అత్యవరమైతే తప్ప ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ బయిటకి రాకూడదని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ బయిటకి వెళ్లినా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

## చర్చలకు ఏపీ సీఎం సమయం ఇవ్వడం లేదు

నవలి ప్రాజెక్టుపై చర్చలకు చంద్రబాబు రావడం లేదు

తుంగభద్ర డ్యామ్‌కు 33 కొత్త క్రస్ట్ గేట్ల ఏర్పాటు దాదాపు పూర్తి

మే 15న గేట్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం




గేట్ల ఏర్పాటు ఖర్చును కర్ణాటక, ఏపీ పంచుకున్నాయని వెల్లడి

బోర్డు సమావేశంలోనే నవలిపై నిర్ణయం తీసుకోవాలని స్పష్టీకరణ

## హర్మూజ్ జలసంధిలో ‘ప్రాజెక్ట్ ఫ్రీడమ్’.. అమెరికా భారీ ఆపరేషన్




చిక్కుకున్న విదేశీ నౌకలను సురక్షితంగా బయటకు తీసుకురావడమే లక్ష్యం

ఇది మానవతా చర్య అని, అడ్డుకుంటే తీవ్రంగా స్పందిస్తామని ట్రంప్ హెచ్చరిక

ఇరాన్‌తో సానుకూల చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్

# ఢిల్లీ నుంచి బెంగాల్ వరకు...

‘కమలం’ మ్యాప్‌ను షేర్ చేసిన బీజేపీ

భారతదేశం ‘మోదీమయం’ అంటూ ట్వీట్

ఢిల్లీ నుంచి బెంగాల్ వరకు గెలుపు కేవలం విస్తరణ కాదని వ్యాఖ్య

ప్రగతి పథంలో సాగేందుకు ప్రజలు బీజేపీపై చూపిన విశ్వాసానికి ప్రతీక అని ట్వీట్




ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ గెలుపు నేపథ్యంలో బీజేపీ ‘ఎక్స్’ వేదికగా ‘మోదీమయమైన భారత్’ అని ట్వీట్ చేసింది. కమలం బెంగాల్‌ను కూడా చేరుకుందని పేర్కొంది. ఢిల్లీ నుంచి బెంగాల్ వరకు గెలుపు కేవలం విస్తరణ కాదని, ప్రగతిపథంలో సాగేందుకు దేశ ప్రజలు తమపై చూపించిన విశ్వాసానికి ప్రతీక అని రాసుకొచ్చింది. ఉత్తరాది నుంచి ఈశాన్యం వరకు మార్పు కొనసాగుతోందని, ఇప్పుడీ ప్రయాణంలో పశ్చిమ బెంగాల్ అనే అతిపెద్ద అధ్యాయం చేరిందని పేర్కొంది. మనందరం కలిసి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మిద్దామని ‘ఎక్స్’ వేదికగా పిలుపునిచ్చింది. ఈ మేరకు బీజేపీ ఒంటరిగా, మిత్రపక్షాలతో కలిసి అధికారంలో ఉన్న రాష్ట్రాలతో మ్యాప్‌ను పంచుకుంది. హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, త్రిపుర, అసోం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, సిక్కిం, బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బీజేపీ, మిత్రపక్షాలు అధికారంలో ఉన్నాయంటూ కాషాయం రంగుతో మ్యాప్‌ను ట్వీట్ చేసింది. దీని ప్రకారం, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఝార్ఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, మిజోరాంలలో బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్నాయి.

# ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకున్న విశ్వాసమే ఎన్డీయే విజయం

- ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై సీఎం చంద్రబాబు స్పందన
- వికసిత భారత్ లక్ష్య సాధనకు ఈ ఫలితం మరింత బలాన్నిచ్చిందని వెల్లడి
- సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ స్ఫూర్తితో ఎన్డీయే ముందుకు సాగుతోందంటూ ప్రకటన



అమరావతి: అసోం, బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి సాధించిన చారిత్రక విజయం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకున్న అచంచల విశ్వాసానికి, ఆయన దార్శనికతకు అద్దం పడుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ విజయం ‘వికసిత భారత్’ లక్ష్య సాధన ప్రయాణానికి మరింత బలాన్ని చేకూర్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. మిగతా.. 2లో

## బెంగాల్ లో చారిత్రక విజయం దిశగా బీజేపీ...




నారా లోకేశ్ స్పందన

అసోం, బెంగాల్‌లో ఎన్డీయే విజయాలపై హర్షం

ఇది అభివృద్ధి, స్థిరత్వానికి లభించిన ప్రజామోదం

మోదీ దార్శనిక నాయకత్వానికి ప్రజలు ఆమోద ముద్ర వేశారు

## ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు కాలం చెల్లింది: బండి సంజయ్




ఎన్నికల ఫలితాలు రేవంత్, స్టాలిన్ కు చెంపపెట్టు అన్న బండి సంజయ్

రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా

పీఎంజే జ్యూవెలరీ దుకాణంలో కాల్పుల ఘటనను ఖండించిన కేంద్ర మంత్రి

## చర్చలకు ఏపీ సీఎం సమయం ఇవ్వడం లేదు

అమరావతి: తుంగభద్ర డ్యామ్‌కు కొత్త క్రస్ట్ గేట్ల ఏర్పాటు పనులు దాదాపు పూర్తయ్యాయని, అయితే నవలి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చల్లో జాప్యం జరుగుతోందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఆయన తుంగభద్ర డ్యామ్ వద్ద గేట్ల ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్ మాట్లాడుతూ.. "తుంగభద్ర డ్యామ్‌కు మొత్తం 33 కొత్త గేట్లను అమర్చాం. కేవలం కొప్పాలి పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. మే 7 నాటికి ఆ పనులను పూర్తి చేసి, మే 15న ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం" అని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు రూ.54 కోట్లు ఖర్చయిందని, ఈ వ్యయాన్ని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ 64:34 నిష్పత్తిలో భరించాయని ఆయన వివరించారు. ఈ గేట్ల ఏర్పాటుతో 7.50 లక్షల మంది రైతుల ప్రయోజనాలు కాపాడినట్లు అవుతుందని అన్నారు. అనంతరం నవలి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, డ్యామ్‌లో పూడికతీత అంశాలపై విలేకరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. "ఈ విషయంలో చర్చించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మాకు సమయం ఇవ్వడం లేదు. ప్రస్తుతం ఏపీకి ఎక్కువ నీరు అందుతుండటంతో ఆయనకు ఆసక్తి లేనట్లుంది. ఈ అంశంపై ఏ నిర్ణయం తీసుకోవాలన్నా బోర్డు సమావేశంలోనే చర్చించి తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. డ్యామ్‌లో పూడిక తొలగించడం అంత సులభమైన విషయం కాదని, దానికి గ్లోబల్ టెండర్ పిలవాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కొత్త గేట్లు రాబోయే 50 ఏళ్లపాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తాయని డీకే శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కోసం ఒక పంటను త్యాగం చేసిన రైతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### హర్మూజ్ జలసంధిలో 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'..
## అమెరికా భారీ ఆపరేషన్

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. హర్మూజ్ జలసంధిలో చిక్కుకున్న విదేశీ వాణిజ్య నౌకలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' పేరుతో ప్రత్యేక ఆపరేషన్ చేపడుతున్నట్లు వెల్లడించారు. సోమవారం ఉదయం ఈ ఆపరేషన్ ప్రారంభమవుతుందని తెలిపారు. ట్రూత్ సోషల్ వేదికగా ఈ విషయాన్ని ప్రకటించిన ట్రంప్ ఈ వివాదంతో ఏమాత్రం సంబంధం లేని అనేక దేశాల నౌకలు అక్కడ చిక్కుకుపోయాయని పేర్కొన్నారు. వారిని 'అమాయక బాధితులు'గా అభివర్ణించారు. ఆ నౌకల్లోని సిబ్బంది వద్ద ఆహారం, నిత్యావసరాలు అడుగంటుతున్నాయని, ఇది పూర్తిగా మానవతా దృక్పథంతో చేపడుతున్న చర్య అని వివరించారు. ఈ ఆపరేషన్‌కు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) పూర్తి మద్దతు ప్రకటించింది. గైడెడ్-మిసైల్ డిస్ట్రాయర్లు, 100కు పైగా విమానాలు, 15,000 మంది సైనికులు ఇందులో పాల్గొంటారని తెలిపింది. ఇదే సమయంలో, ఈ మానవతా సహాయక చర్యలకు ఎవరైనా అడ్డుతగిలితే తీవ్రంగా స్పందించాల్సి ఉంటుందని ట్రంప్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు, ఇరాన్‌తో తమ ప్రతినిధులు చాలా సానుకూల చర్చలు జరుపుతున్నారని ట్రంప్ పేర్కొనడం గమనార్హం. అయితే, కొన్ని రోజుల క్రితమే ఇరాన్ ప్రతిపాదించిన 14-సూత్రాల శాంతి ప్రణాళికను ట్రంప్ 'ఆమోదయోగ్యం కాదు' అని తోసిపుచ్చారు. తాజా పరిణామాలపై స్పందించిన ఇరాన్, హర్మూజ్ జలసంధిలో అమెరికా జోక్యాన్ని కాల్పుల విరమణ ఉల్లంఘనగా పరిగణిస్తామని హెచ్చరించింది.

## బెంగాల్ లో చారిత్రక విజయం దిశగా బీజేపీ...
### నారా లోకేశ్ స్పందన

అమరావతి: నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతోంది. అసోం, పశ్చిమ బెంగాల్ లో ఎన్డీయే కూటమి విజయపథంలో దూసుకెళుతోంది. ముఖ్యంగా, బెంగాల్ లో బీజేపీ చరిత్ర సృష్టిస్తోంది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఎన్డీయే కూటమి విజయాల పట్ల సోషల్ మీడియాలో అభినందనలు తెలియజేశారు. "అసోం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయేకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. అభివృద్ధి, స్థిరత్వం, నిర్ణయాత్మక నాయకత్వంపై ప్రజలకు ఉన్న బలమైన విశ్వాసానికి ఈ ప్రజా తీర్పు అద్దం పడుతోంది" అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు. "మోదీ నాయకత్వంలో వేగంగా, పారదర్శకంగా, సమగ్రంగా అందే పాలనపై దేశ ప్రజల నమ్మకాన్ని ఈ తీర్పు మరింత బలపరిచింది. వృద్ధి, అవకాశాలు, సమ్మిళిత ప్రగతిని ఆకాంక్షించే భవిష్యత్ భారత్‌కు ఇది బలమైన ఆమోదం" అని ఆయన తన పోస్టులో వివరించారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మొత్తం 293 స్థానాలకు గాను... ఓట్ల లెక్కింపులో బీజేపీ 5 స్థానాల్లో విజయం నమోదు చేసింది. మరరో 191 స్థానాల్లో ముందంజలో ఉంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ 2 స్థానాల్లో గెలిచింది. 91 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.

## లిపులేఖ్‌పై మళ్లీ వివాదం..
## కైలాస యాత్రపై భారత్‌కు నేపాల్ అభ్యంతరం

ఢిల్లీ: కైలాస మానస సరోవర యాత్ర విషయంలో భారత్, నేపాల్ మధ్య మరోసారి సరిహద్దు వివాదం రాజుకుంది. యాత్ర కోసం ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ కనుమ మార్గాన్ని ఉపయోగించడాన్ని నేపాల్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ ప్రాంతం తమ భూభాగమని, తమ అనుమతి లేకుండా అక్కడ ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం ఖాట్మండూలో నేపాల్ విదేశాంగ శాఖ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది.

ఏమిటీ వివాదం?

ప్రతిష్ఠాత్మకమైన కైలాస మానస సరోవర యాత్ర-2026ను జూన్ నుంచి ఆగస్టు మధ్య నిర్వహించనున్నట్లు భారత విదేశాంగ శాఖ ఇటీవల ప్రకటించింది. సిక్కింలోని నాథూ లా, ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ అనే రెండు మార్గాల ద్వారా యాత్ర కొనసాగుతుందని తెలిపింది. ఇందుకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు కూడా ప్రారంభమయ్యాయి. అయితే, ఈ నిర్ణయంపై నేపాల్ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తమతో సంప్రదించకుండా, తమ భూభాగంపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించింది. ఈ అంశాన్ని దౌత్య మార్గాల ద్వారా భారత్, చైనా దృష్టికి తీసుకెళ్లామని తెలిపింది.

భారత్ స్పందన

నేపాల్ అభ్యంతరాలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. లిపులేఖ్ విషయంలో తమ వైఖరి స్పష్టంగా ఉందని, అందులో ఎలాంటి మార్పు లేదని తెలిపింది. 1954 నుంచి కైలాస యాత్రకు ఇదే మార్గాన్ని ఉపయోగిస్తున్నామని, ఇది కొత్త పరిణామం కాదని పేర్కొంది. నేపాల్ ప్రాదేశిక వాదనలకు చారిత్రక ఆధారాలు లేవని, ఏకపక్షంగా సరిహద్దులను విస్తరించుకోవడం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. అయితే, సరిహద్దు వివాదాలు సహా అన్ని ద్వైపాక్షిక సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

నేపథ్యం

1816 నాటి సుగౌలీ ఒప్పందం ప్రకారం కాళీ నదికి తూర్పున ఉన్న లింపియాధుర, కాలాపానీ, లిపులేఖ్ ప్రాంతాలు తమవేనని నేపాల్ వాదిస్తోంది. అయితే, 2020లో లిపులేఖ్ కనుమ వరకు భారత్ 80 కిలోమీటర్ల పొడవైన రహదారిని నిర్మించడంతో ఈ వివాదం తీవ్రస్థాయికి చేరింది. అప్పటి కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం ఈ మూడు ప్రాంతాలను తమ దేశంలో అంతర్భాగంగా చూపుతూ కొత్త రాజకీయ పటాన్ని విడుదల చేసింది. అప్పటి నుంచి ఈ వివాదం కొనసాగుతూనే ఉంది.

## ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకున్న విశ్వాసమే ఎన్డీయే విజయం

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' అనే స్ఫూర్తితో దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ ఎన్నికల ఫలితాలు ఆ విషయాన్ని మరోసారి స్పష్టం చేశాయని చంద్రబాబు పేర్కొన్నారు. అభివృద్ధి పట్ల ఎన్డీయేకు ఉన్న తిరుగులేని నిబద్ధతకు ప్రజలు తమ మద్దతును స్పష్టంగా తెలియజేశారని వ్యాఖ్యానించారు. దేశాన్ని ఓ అభివృద్ధి చెందిన శక్తిగా మార్చాలనే సంకల్పానికి ఈ తీర్పుతో మరింత ఊపు వచ్చిందని ఆయన తెలిపారు. ఈ విజయం యావత్ దేశ ప్రజల విజయమని ఆయన కొనియాడారు. ఈ ఫలితాలు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇచ్చాయని చంద్రబాబు అన్నారు. నేటి యువభారతం విశ్వసనీయత, అభివృద్ధి, పౌరులతో నిజాయతీపూర్వకమైన సంబంధాలకే అధిక ప్రాధాన్యత ఇస్తుందనే వాస్తవాన్ని ఈ తీర్పు చాటి చెప్పిందని ఆయన విశ్లేషించారు. అభివృద్ధి అజెండాకే ప్రజలు పట్టం కడతారనడానికి ఈ విజయమే నిదర్శనమని స్పష్టం చేశారు. ఈ చారిత్రక విజయం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌లకు చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, ఎన్డీయే తరఫున విజయం సాధిస్తున్నఅభ్యర్థులకు, అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు, చారిత్రక తీర్పునిచ్చిన దేశ ప్రజలందరికీ ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు కాలం చెల్లింది: బండి సంజయ్

హైదరాబాద్: దేశ రాజకీయాల్లో విభజన రేఖలు గీసే ప్రయత్నం చేస్తున్న వారికి ప్రస్తుత ఎన్నికల ఫలితాలు సరైన గుణపాఠమని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలరీ దుకాణంలో జరిగిన దోపిడీ ప్రయత్నం, కాల్పుల ఘటనలో గాయపడిన వారిని ఆయన పరామర్శించారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు కాలం చెల్లిందని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్‌లకు ఈ ఫలితాలు ఒక చెంపపెట్టు వంటివని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పీఎంజే జ్యువెలరీ దుకాణంలో జరిగిన కాల్పుల ఘటనను ఆయన ఖండించారు. గాయపడిన సిబ్బంది ధైర్యాన్ని మెచ్చుకుంటూ, వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని యాజమాన్యాన్ని కోరారు. బాధితులకు కేంద్ర ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధితులకు ధైర్యం చెప్పాల్సింది పోయి, ఇలాంటి సున్నితమైన అంశాలను కూడా కొందరు రాజకీయ కోణంలో చూడటం దురదృష్టకరమని మండిపడ్డారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారని, దోషులు తప్పించుకోలేరని ఆయన స్పష్టం చేశారు.

# దీదీ కంచుకోటను బద్దలుకొట్టిన కమలం

ఢిల్లీ: టీఎంసీ కంచుకోటను భాజపా బద్దలు కొట్టింది. 15 ఏళ్లుగా ఎదురులేకుండా బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీకి గట్టి షాకిచ్చింది. గత రెండు దఫాల్లో సాధ్యంకాని విజయం ఈసారి కమలనాథుల వశమైంది. పశ్చిమబెంగాల్ లో అనుసరించిన పదునైన వ్యూహం ఈసారి పార్టీకి కచ్చితమైన ఫలితాన్ని తీసుకొచ్చింది. భాజపా అగ్రనేత అమిత్‌షా అన్నీ తానై ఈ ఎన్నికల్లో పార్టీని నడిపించారు.

ఎదురుదెబ్బలను విశ్లేషించుకొని..

2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అంచనాలను తలకిందులు చేస్తూ మమతా బెనర్జీ సత్తా చాటారు. నాడు భాజపా 10,000 కంటే తక్కువ ఓట్ల తేడాతో 40 స్థానాలు, 5,000 కంటే తక్కువ ఓట్లతో 20 స్థానాలు కోల్పోయి 77 స్థానాలకే పరిమితమైంది. దీంతో దీదీని ఓడించడం అంత సులువు కాదని గ్రహించిన భాజపా వ్యూహాన్ని మార్చుకొంది. సునీల్ భన్సల్ పార్టీ ఇన్‌ఛార్జిగా.. వ్యవస్థీకృత మార్పులు తీసుకొచ్చారు. అమిత్‌షాకు భన్సల్ నమ్మకస్తుడని పేరు. టికెట్ల పంపిణీ విషయంలో సెలబ్రిటీలు, ఫిరాయింపుదార్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పట్టున్న పార్టీ నాయకులకు భాజపా పెద్దపీట వేసింది. ప్రతి బూత్‌స్థాయిలో 300 ఓట్లను సమీకరించగల వారికే టికెట్లు కేటాయించింది.

అమిత్ షా కనుసన్నల్లో పన్నా ప్రముఖ్ వ్యవస్థ

స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన చోట్ల పుంజుకోవడానికి బూత్ స్థాయి మేనేజ్‌మెంట్‌కు తెరతీసింది. పోలింగ్ కేంద్రాల్లో బలమైనవి, దృష్టిపెట్టాల్సినవి, బలహీనమైనవి అంటూ మూడు వర్గీకరణలు చేసింది. ఇక్కడే 'పన్నా ప్రముఖ్' వ్యవస్థ పనిచేసింది. ప్రతి కార్యకర్త 10-15 కుటుంబాలతో సత్సంబంధాలు నెరిపి 30-60 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేలా చేశారు. దీంతోపాటు భాజపా 'శక్తికేంద్రాలు'గా వర్గీకరించుకొన్న క్లస్టర్ల నుంచి అధిక పోలింగ్ ఉండేలా నిర్దేశించారు. ఇక అమిత్‌షానే స్వయంగా 152కు పైగా నియోజకవర్గాల్లోని 44,000 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన సమావేశాలను పర్యవేక్షించారంటే భాజపా ఏ స్థాయిలో దృష్టిపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. పన్నా ప్రముఖ్ నెట్‌వర్క్‌ను సునీల్ భన్సల్ చూసుకోగా.. బూత్ స్థాయి సమన్వయ బాధ్యతలను భూపేంద్ర యాదవ్ స్వీకరించారు. ఫలితంగా బెంగాల్‌లో రికార్డ్ స్థాయిలో దాదాపు 92శాతం పోలింగ్ నమోదైంది. ఇది భాజపాకు కచ్చితంగా కలిసొచ్చింది. బూత్ స్థాయి సమావేశాల్లో కార్యకర్తలు మమత సర్కారు వైఫల్యం, శాంతి భద్రతల పరిస్థితి, బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు, ఆర్జీకర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై హత్యాచారం వంటివి ప్రస్తావించారు. ఇక ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి తల్లికి కూడా పానిహాటి నుంచి భాజపా టికెట్ కేటాయించి.. ఆ అంశాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చింది. దీంతో మమతా విజయావకాశాలను దెబ్బకొట్టినట్లయ్యింది. పశ్చిమ బెంగాల్‌లో 70శాతం ఉన్న హిందూ ఓటర్ల ఏకీకరణే లక్ష్యంగా భాజపా పనిచేసింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను దృష్టిలోపెట్టుకొని వ్యూహాలను అమలు చేసింది.

స్థానిక ఎమ్మెల్యేలను టార్గెట్ చేసి..

2021 ఎన్నికల వేళ నేరుగా మమతా బెనర్జీని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసి భాజపా దెబ్బతింది. ఈసారి మాత్రం ఆ తప్పు చేయలేదు. స్థానిక ఎమ్మెల్యేల పనితీరు, అవినీతిని లక్ష్యంగా చేసుకొని భాజపా శ్రేణులు ప్రచారం చేశాయి. 220 నియోజకవర్గాల్లోని టీఎంసీ ఎమ్మెల్యేలపై 'ఛార్జిషీట్లు' విడుదల చేసి ప్రజల్లోకి తీసుకెళ్లారు. 10,000 కిలోమీటర్ల మేరకు భాజపా పరివర్తన్ యాత్రను చేపట్టింది. ఫలితంగా 77 మంది అభ్యర్థులను టీఎంసీ మార్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది.

కలిసొచ్చిన మమత ఇబ్బందులు..

ఈసారి ఎన్నికల్లో మమతా బెనర్జీకి మొదటి నుంచి అనుకూలించలేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన వెంటనే టీఎంసీ అనుకూల అధికారుల బదిలీలు, ఐప్యాక్‌పై ఈడీ దాడులు దీదీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. దీనికితోడు ప్రతి 140 మంది ఓటర్లకు ఒక సిబ్బంది చొప్పున మొత్తం 2.4 లక్షల మంది కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. ఈ నిర్ణయంతో పశ్చిమబెంగాల్‌లో అధికార పార్టీల కార్యకర్తలకు సహజంగా ఉండే దూకుడుకు కళ్లెం వేసినట్లైంది. దీనికితోడు సర్ విషయంలో న్యాయస్థానాల వద్ద మమత సర్కారు చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీశాయి.

మహిళలు, యువత, రైతులే లక్ష్యంగా మేనిఫెస్టో..

పశ్చిమబెంగాల్‌లో మహిళా ఓటర్లను ఆకట్టుకొన్న పార్టీకే విజయం లభిస్తుంది. ఇప్పటికే టీఎంసీ నుంచి వారికి లక్ష్మీభాండార వంటి పలు పథకాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో మహిళా సాధికారతే తమ మ్యానిఫెస్టో లక్ష్యమంటూ భాజపా అగ్రనేత అమిత్‌షా ప్రకటించారు. అంతేకాదు, ప్రతి మహిళకు నెలకు రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మమతా సర్కారు ఇస్తున్న దానికిది రెట్టింపు. గర్భిణులకు రూ.21,000, మహిళలకు ఉచిత బస్సు, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్త్రీలకు 33శాతం రిజర్వేషన్, యువతకు నెలకు రూ.3,000 భృతి, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి ఏక మొత్తంగా రూ.15,000 మద్దతు ప్రకటించింది. వరిని క్వింటాల్ రూ.3,100కు కొనుగోలు వాగ్దానం, పీఎం కిసాన్ సమ్మాన్ నిధిలో రాష్ట్ర వాటా పెంచి రైతులకు ఏటా రూ.9,000 చెల్లించేట్లు ఇచ్చిన హామీలు ఆకర్షించాయి.

ఉత్తర బెంగాల్‌పై పట్టు బిగించి..

సహజంగానే ఉత్తరబెంగాల్‌లో భాజపాకు పట్టుంది. ఇక్కడ తేయాకు తోటల సంక్షోభంతో ఇబ్బందులు పడుతున్న రాజబోంగ్షీల సమస్యలపై పార్టీ ఈసారి దృష్టిపెట్టింది. వీరి సంఖ్య 10 లక్షలకు పైగానే ఉంటుంది. ఇక్కడ 2 శాతం ఓట్లు పెరిగినా.. ఈ ప్రాంతంలో తమ సీట్లను 40కు పైగా పెంచుకొనే అవకాశాన్ని గ్రహించి వాడుకొంది. స్వయంగా అమిత్‌షా ఈ ప్రాంతంలో ప్రచారానికి వచ్చారు.

### మీకు మేమున్నాం..

శాంతిభద్రత, సరిహద్దుల రక్షణ విషయంలో భాజపా తనదైన శైలిలో ప్రచారం చేసింది. పార్టీ అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోనే 100% కంచె నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించింది. పశువుల అక్రమ రవాణా, అక్రమ చొరబాట్లను అణచివేస్తామన్న హామీలు ఓటర్లపై పనిచేశాయి.

స్థానిక నేతలే కీలకం..

పశ్చిమబెంగాల్‌లో 'బయటవారు' అన్న ముద్ర పోగొట్టుకోవడానికి భాజపా ప్రచారంలో కూడా జాగ్రత్తలు తీసుకొంది. సువేందు అధికారి, సుకాంత్ మజుందార్, దిలీప్ ఘోష్ వంటివారిని ముందుంచి ప్రచారం చేయించింది. కీలక ప్రాంతాల్లో మాత్రం కేంద్ర నేతలే ప్రచారం చేశారు. కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్రంలో ఏకంగా 66 ర్యాలీలు చేపట్టారు. ప్రధాని మోదీ 18 కార్యక్రమాల్లో, జేపీ నడ్డా 10 ర్యాలీల్లో ప్రచారాన్ని నడిపించారు.

# ద్రవిడ కోటను బద్దలుకొట్టిన విజయ్..

తొలిసారి ఎన్నికల బరిలోకి దిగి, అధికారాన్ని కైవసం చేసుకునే అంచున నిలిచి, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

వ్యూహాలు.. ఫలితాలు

2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మధ్యాహ్నం 1 గంట సమయానికి టీవీకే రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు గానూ 107 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మేజిక్ ఫిగర్‌కు కేవలం 11 సీట్ల దూరంలో నిలిచింది. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి ద్రవిడ దిగ్గజాల మధ్య నూతన శక్తిగా బరిలోకి దిగిన టీవీకే, అందరి అంచనాలను తలకిందులు చేసింది. 1962లో కె. కామరాజ్ నేతృత్వంలోని కాంగ్రెస్ తర్వాత తమిళనాడులో ఒక ద్రవిడేతర పార్టీ అధికారం చేపట్టడం ఇదే ప్రథమం కానుంది.



ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ఈ ఎన్నికల్లో ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. అయితే, ద్రవిడ పార్టీలకు ప్రత్యామ్నాయం లేదనుకున్న ఓటర్లకు విజయ్ ఒక కొత్త 'ఎంపిక'ను అందించారు. పెరియార్ సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని తన ప్రచారంలో జోడించి, డీఎంకే వ్యవస్థాపకుడు అన్నాదురై, ఏఐఏడీఎంకే వ్యవస్థాపకుడు ఎంజీఆర్ ఆశీస్సులు తనకు ఉన్నాయని చెప్పడం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారు.

డీఎంకేకు కోలుకోలేని దెబ్బ

ఈ ఫలితాలు డీఎంకేకు కోలుకోలేని దెబ్బ. వరుస విజయాలతో దూకుడు మీద ఉన్న స్టాలిన్ పార్టీకి ఇది ఊహించని పరాజయం. 2011లో జయలలిత చేతిలో ఓటమి తర్వాత డీఎంకే పదేళ్ల పాటు రాజకీయంగా ఇబ్బందులు పడింది. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి తలెత్తవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఏఐఏడీఎంకేకు పునరుజ్జీవం

మరోవైపు ఈ ఎన్నికల ఫలితాలు ఏఐఏడీఎంకేకు ఒకరకంగా పునరుజ్జీవం లాంటివి. నాయకత్వ లేమి, ముఖ్య నేతలు పార్టీని వీడటంతో బలహీనపడిందని భావించినప్పటికీ ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో పట్టు నిలుపుకొని ఆశ్చర్యపరిచింది. ఓటమి పాలైనా, పార్టీ పునర్నిర్మాణానికి ఈ ఫలితాలు ఒక బలమైన పునాది వేశాయని చెప్పవచ్చు. మొత్తం మీద ఈ ఎన్నికలు తమిళనాడు రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాయి.

రెండేళ్ల క్రితం 2024 ఫిబ్రవరిలో 'తమిళగ వెట్రి కళగం' పేరుతో రాజకీయ పార్టీని ప్రారంభించారు విజయ్. 'రాజకీయాలంటే కేవలం నాకు మరో వృత్తి కాదు. ప్రజలకు సేవ చేసే పవిత్రమైన పని ఇది. రాజకీయాలు నాకు హాబీ కాదు. నా తపన' అంటూ ప్రజల మనసులో నాటుకుపోయే ప్రారంభ ప్రసంగంలోనే తన ఉద్దేశాన్ని స్పష్టంగా చెప్పారీ నటుడు. అదే రోజు సినిమాల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు ప్రకటించడం మరింత ఆకర్షించింది. 'జననాయగన్' తన చివరి సినిమా అని, ఆ తర్వాత పూర్తి జీవితం రాజకీయాలకే అంకితమని నాడు విజయ్ వెల్లడించారు. జన్ జీలో విజయ్‌కి మంచి ఫాలోయింగ్ ఉంది. దాన్ని అందిపుచ్చుకున్న ఈ నటుడు.. తాజా ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తుపెట్టుకోనని చెప్పి యువతకు 'గోట్ (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)'గా కన్పించారు.

ఫ్యాన్స్ 'పులి'..

వాస్తవానికి రాజకీయాల్లోకి వచ్చేందుకు విజయ్ చాలా ఏళ్ల నుంచే ప్రయత్నించారు. 2009లో దాదాపు 85వేల మంది ఉన్న తన ఫ్యాన్ క్లబ్‌లను 'విజయ్ మక్కల్ ఇయక్కమ్ (వీఎంఐ)' పేరుతో సంక్షేమ సంఘంగా ఏకీకృతం చేశారు. తొలినాళ్లలో సామాజిక సేవ వేదికగా ఉన్న 'వీఎంఐ'.. 2011 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే నేతృత్వంలోని కూటమికి మద్దతిచ్చింది. దీంతో విజయ్ రాజకీయ ఆకాంక్ష తొలిసారి బయటపడినట్లయ్యింది. 2020లో ఈ 'వీఎంఐ'ని విజయ్ తండ్రి రాజకీయ పార్టీగా రిజిస్టర్ చేయించారు. అయితే, దీన్ని విజయ్ నాడు బహిరంగంగానే తోసిపుచ్చారు. కొంతకాలం దీనిపై న్యాయపోరాటం చేసిన తర్వాత.. ఆల్ ఇండియా తళపతి విజయ్ మక్కల్ ఇయక్కమ్ పేరుతో రిజస్టరైన పార్టీ రద్దయ్యింది. ఏడాది తర్వాత ఈ పార్టీకి చెందిన క్యాడర్.. తమిళనాడు స్థానిక ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేయగా.. 169 స్థానాలకు గానూ 115 చోట్ల విజయం సాధించింది. ఆ తర్వాత నుంచి విజయ్ రాజకీయ కెరీర్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టారని సన్నిహిత వర్గాలు చెబుతుంటాయి. రాజకీయాల్లోకి రాకముందు నుంచే.. విజయ్ చాలాసార్లు సామాజిక అంశాలపై తన గళాన్ని వినిపించారు. 2017లో 'నీట్' వ్యతిరేక ఆందోళనల్లో పాల్గొన్నారు. శ్రీలంక తమిళులకు మద్దతుగా నాగపట్టిణం మత్స్యకారులను కలవడం 2011లో చర్చనీయాంశమైంది.

వివాదాల 'కత్తి'..

రాజకీయాల్లో విజయ్ ప్రయాణం నల్లేరుపై నడకేం కాదు. ఆరంభంలోనే ఆయనను వివాదాలు చుట్టుముట్టాయి. గతేడాది సెప్టెంబరులో కరూర్‌లో ఆయన ఎన్నికల ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41మంది మృతి చెందడంతో ఆ ఘటన చెరగని మచ్చలా మారింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత కోర్టును ఆశ్రయించడం సంచలనం సృష్టించింది. ఆ సమయంలో నటుడిపై ఆమె చేసిన ఆరోపణలు ఎన్నికల వేళ ప్రత్యర్థులకు అస్త్రంగా మారాయి. ఇక, ఆయన చివరి సినిమా 'జననాయగన్' విడుదలకు సెన్సార్ బోర్డు బ్రేక్ వేయడం కూడా రాజకీయ వివాదానికి దారితీసింది. అయితే, వివాదాలపై విజయ్ స్పందించిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. ప్రత్యర్థులపై పదునైన విమర్శలకు బదులు.. తన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఆయన ముందుకెళ్లారు.

హామీ 'అదిరింది'..

ఇక, మహిళలు, యువతను ఆకట్టుకునేలా రూపొందించిన టీవీకే మ్యానిఫెస్టో కూడా విజయ్‌కి కలిసొచ్చింది. డీజిల్‌పై సబ్సిడీ, బీమా, మత్స్యకారులకు రిలీఫ్ ఫండ్ వంటివి ఓటర్లను దగ్గరకు చేర్చాయి. యువత కోసం రూ.25లక్షల వరకు విద్యా రుణాలు, మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, ఏడాదికి ఆరు ఉచిత సిలిండర్లు, అమ్మాయిలకు పెళ్లి కానుకగా 8 గ్రాముల బంగారం వంటి హామీలు పనిచేశాయి. తన పార్టీ తొలి మహా సభలోనే 'కులగణన'పై విజయ్ ఇచ్చిన హామీ, డీఎంకే అవినీతి పాలనను ఎండగట్టడం వంటివి ఓటర్లను బాగా ఆకర్షించాయి.

అయ్యారు మరో 'ఎంజీఆర్'..

తమిళనాట సినీతారలను ఎంతగా ఆదరిస్తారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎంజీఆర్, అన్నాదురై, జయలలిత వంటి వారు రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించారు. ఇప్పుడు విజయ్ గెలుపుతో తమిళ ప్రజల అభిమానం మరోసారి రుజువైనట్లయ్యింది. వాస్తవానికి ఈ ఎన్నికల్లో డీఎంకేనే మరోసారి అధికారంలోకి వస్తుందని అత్యధిక ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఒక్క సర్వే మాత్రం విజయ్ విజయం సాధిస్తారని ఊహించింది. ఆయన 'మరో ఎంజీఆర్' అవుతారని చెప్పింది. అన్నట్లుగా నేటి ఫలితాల్లో టీవీకే హవా ప్రదర్శించింది.

### రూ.23,935.60 కోట్ల బడ్జెట్‌కు
## కేంద్రం ఆమోద ముద్ర

మొదటి పేజి తరువాయి

దీంతో దాదాపు 8 నెలలుగా పెండింగులో ఉన్న టెండర్లను తెరిచేందుకు మార్గం సుగమం అయ్యింది. భూసేకరణ ప్రక్రియ పూర్తయినప్పటికీ, రోడ్డు నిర్మాణానికి వీలుగా ఎలాంటి పురోగతి లేక ప్రాజెక్టు దాదాపు ఏడాదిగా పెండింగులో ఉంది.

భారీగా పెరిగిన బడ్జెట్

తొలుత రూ.15 వేల కోట్లతో 161.518 కి.మీ. నిడివితో ఉత్తర భాగాన్ని నిర్మించనున్నట్టు అంచనాలు రూపొందించినప్పటికీ, తాజాగా పీపీపీఏసీ ఏకంగా రూ.23,935.60 కోట్ల బడ్జెట్‌కు ఆమోద ముద్ర వేసింది. అంటే అంచనాలు దాదాపు రూ.9 వేల కోట్ల మేర పెరిగిపోయాయి. కాగా మూడేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. ఒకవేళ జాప్యం జరిగితే ఈ అంచనా మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ లెక్కన పరిశీలిస్తే దక్షిణ భాగం నిర్మాణానికి రూ.35 వేల కోట్ల వ్యయమయ్యే అవకాశం కన్పిస్తోంది. దక్షిణ భాగం విషయంలో ఇంకా అలైన్‌మెంటు కూడా ఖరారు కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం 208 కి.మీ.తో ఓ అలైన్‌మెంటును రూపొందించినా, ఎన్‌హెచ్‌ఏఐ దాన్ని పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అది ఖరారై డీపీఆర్ సిద్ధమైతే వ్యయంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఉత్తర భాగం రెండు ప్యాకేజీలుగా..

ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం మొత్తం నిడివి161.518 కి.మీ.లు. తొలుత 8 వరసలతో నిర్మించాలని భావించినప్పటికీ, 6 వరసలకే ప్రస్తుతం కేంద్రం పరిమితం చేసింది. దీనిని రెండు ప్యాకేజీల్లో నిర్మించనున్నారు. ప్యాకేజీ--1 కింద సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు (83.518 కి.మీ) నిర్మిస్తారు. ప్యాకేజీ--2 కింద ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి--భువనగిరి జిల్లా తంగేడ్‌పల్లి గ్రామం వరకు (78 కి.మీ.లు) వరకు నిర్మిస్తారు.

90 మీటర్ల వెడల్పే..

తొలుత 8 వరసల రోడ్డుగా ప్రతిపాదించడంతో ఎన్‌హెచ్‌ఏఐ 100 మీటర్ల వెడల్పుతో అలైన్‌మెంటును రూపొందించి, 1,933 హెక్టార్ల భూమి కావాలని ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు భూమిని అప్పగించింది. తర్వాత రోడ్డును 6 వరసలకే కుదించటంతో, ఇప్పుడు 90 మీటర్ల వెడల్పు అలైన్‌మెంటు సరిపోతుందని కేంద్రం తేల్చింది. మిగిలే 10 మీటర్ల అలైన్‌మెంటు భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వ వినియోగానికి అప్పగించాలని నిర్ణయించింది.

హైబ్రిడ్ యాన్యూటీ మోడల్

ఉత్తర భాగం కోసం పీపీపీ, బీఓటీ నిర్మాణ పద్ధతులను పరిశీలించి చివరకు హైబ్రిడ్ యాన్యూటీ మోడల్‌ను ఎంపిక చేశారు. కేంద్రం 40% నిధులు నిర్మాణ సంస్థకు చెల్లించనుండగా, 60% నిధులను నిర్మాణ సంస్థ సమకూర్చుకోనుంది. నిర్మాణ సంస్థతో 15 ఏళ్ల కాలానికి ఎన్‌హెచ్‌ఏఐ ఒప్పందం చేసుకుంటుంది. ఆ సంస్థ ఖర్చు చేసిన 60% నిధులను వడ్డీతో సహా వాయిదాల పద్ధతిలో చెల్లిస్తుంది. 15 ఏళ్ల వరకు రోడ్డు నిర్వహణ బాధ్యత నిర్మాణ సంస్థదే.

## సర్' పేరుతో భాజపా ఓట్లు దొంగిలించింది

మొదటి పేజి తరువాయి




స్వాతంత్ర్యం తర్వాత తొలిసారిగా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తుండగా, 15 ఏళ్ల సుదీర్ఘ పాలన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఓటమి అంచున నిలిచింది. ఈ కీలక తరుణంలో టీఎంసీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తలకు కీలక సందేశం ఇచ్చారు. ఓటమిని అంగీకరించకుండా, చివరి వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఒక వీడియో సందేశంలో దీదీ మాట్లాడుతూ... పార్టీ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఎవరూ కౌంటింగ్ కేంద్రాలను విడిచి వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. "ఇది బీజేపీ పన్నిన కుట్ర. మొదటి రెండు మూడు రౌండ్లలో వారి ఫలితాలు ముందుగా, మనవి తర్వాత చూపిస్తారని నేను నిన్నటి నుంచే చెబుతున్నాను. సుమారు 100 చోట్ల రెండు, మూడు రౌండ్ల తర్వాత కౌంటింగ్ ఆపేశారు. కల్యాణిలో 7 ఈవీఎంలలో తేడాలు కనిపించాయి" అని ఆమె ఆరోపించారు. కేంద్ర బలగాలను ఉపయోగించి బీజేపీ తమ పార్టీపై దౌర్జన్యానికి పాల్పడుతోందని మమత తీవ్ర విమర్శలు చేశారు. "కేంద్ర బలగాలను అడ్డుపెట్టుకుని టీఎంసీ కార్యాలయాలను ధ్వంసం చేస్తున్నారు, బలవంతంగా ఆక్రమించుకుంటున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓట్లు కొల్లగొట్టి సీట్లు గెలవాలని చూశారు. అయినప్పటికీ మేము 70-100 సీట్లలో ఆధిక్యంలో ఉన్నాం. కానీ, ఆ వార్తలను బయటకు రానీయడం లేదు. పూర్తిగా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు" అని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, కేంద్ర బలగాలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, రాష్ట్ర పోలీసులు కూడా వారికి పూర్తిగా లొంగిపోయి పనిచేస్తున్నారని మమత ఆరోపించారు. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి.. "ఎవరూ నిరాశ చెందవద్దు. సూర్యాస్తమయం తర్వాత మీరు గెలుస్తారని నేను చెప్పాను. ఇంకా 14 నుంచి 18 రౌండ్ల కౌంటింగ్ మిగిలి ఉంది. వేచి చూడండి. మేము మీతో ఉన్నాం. పులి పిల్లల్లా పోరాడండి" అంటూ వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు.

## శ్రీ రాజశ్యామల మహాయజ్ఞం- అమరావతి అభివృద్ధి కొరకై

**- డాక్టర్ మనోజ్, అంబుల వైష్ణవి తపన**



ఏలూరు, నేటి శుభోదయ ::: ముదినేపల్లి గ్రామంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోజ్ ఆసుపత్రి ప్రాంగణంలో అమరావతి అభివృద్ధిలో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో రాజశ్యామల మహా యజ్ఞాన్ని డాక్టర్ మనోజ్ మరియు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ నేడు మా స్వగృహం నందు రాజశ్యామల యజ్ఞం అమరావతి అభివృద్ధి కొరకై చేసామని, అమరావతి తొందరగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పౌరులశీదరూ సంతోషంగా ఉండాలని, మన బిడ్డలు వేరే ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు చేయకుండా మన సొంత రాష్ట్రంలోనే, సొంత స్థలంలోనే, అమరావతిలోనే ఉద్యోగ అవకాశాలు ఉంటాయి కాబట్టి అమరావతిని అభివృద్ధి చేసుకుందాం మన రాష్ట్రాన్ని మనం త్వరిత గతిన నిర్మించుకుందామని, కూటమి ప్రభుత్వం అందరి దయవల్ల అమరావతిని సాధించుకున్నామని.. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి, నేను నా కుమార్తె రాజశ్యామల యజ్ఞం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి,




రాజధానికి భూములు ఇచ్చిన రైతులందరికీ పాద పూజ చేసి సన్మానిస్తున్నామని, రాష్ట్రం సుభిక్షం కోసం, అమరావతి నిర్మాణంలో పాలిభాగస్తులగుటకై ప్రతి ఒక్కరు 116 రూపాయలు సీఆర్డీఏ ఎకౌంట్కు క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించి సహకరించచాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి డాక్టర్ మనోజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి కోసం శ్రీ రాజశ్యామల మహాయజ్ఞం మా ఆస్పత్రి ప్రాంగణంలో అందరి సహకారంతో ఘనంగా నిర్వహించామని, గత రెండేళ్లుగా అమరావతి నిర్మాణానికై 116 రూపాయలు సి ఆర్ డి ఏ అకౌంట్ కు విరాళాలు సేకరిస్తున్నామని, అదేవిధంగా నేను, నా తండ్రి అమరావతికి భూములు ఇచ్చిన రైతులకు పాదపూజ చేసి సన్మానిస్తున్నామని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఒట్టిగడ్డలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పేదల ఆరోగ్యానికి పెద్దపీట.ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**

నేటి శుభోదయ దేవీపట్నం మే 04: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో, నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి చేతుల మీదుగా ఒట్టి గడ్డలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అం5దజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్య కారణాలతో ఆస్పత్రి పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలా మారిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ఆర్థిక సహాయం వివరాలు ఇలా ఉన్నాయి:

కోమలి వీరబాబు 49,258/-
బసవ నిర్మలాదేవి 43,356/-
చవళం భద్రం దొర 40,795/-
గట్టిరామచంద్ర ప్రభు 40,795/-



ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో, వైద్య ఖర్చుల భారం వల్ల ఏ పేదవాడు ఇబ్బంది పడకూడదన్నదే ముఖ్యమంత్రి ఆశయమని ఆయన పేర్కొన్నారు. కష్టకాలంలో ఆపన్నహస్తం అందిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు నిరంతరం ప్రజల చెంత ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు , క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రేలంగి రాంబాబు, ఐ టి డి పి ప్రధాన కార్యదర్శి కుటుంబ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## “వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం”




పెంటపాడు మే 4 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) ప్రజాసంఘాల కార్యాలయం వద్ద మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు.ఎ ఈ చలివేంద్రం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయు మండల కన్వీనర్ దూలం ప్రసాద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ వాతావరణం 43 డిగ్రీల నుండి పైన ఎండలు కాస్తున్నాయని ఈ పరిస్థితుల్లో పెంటపాడు మండలం లో పక్కనే తాడేపల్లిగూడెం వాణిజ్య కేంద్రం మరియు విద్యా కేంద్రం గా వెలసిందని ఈ రోడ్డు నుండి వేలాది మంది ప్రజలు 20, 25 గ్రామాల ప్రజలు ఈ రోడ్డు మార్గంగా ప్రయాణం చేయడం జరుగుతుందన వారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సిఐటియు ఆధ్వర్యంలో ప్రజలు దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రం ఉపయోగ పడుతుందన్నారు. ఈరోజు మజ్జిగ చలివేంద్రం బిల్డింగు వర్కర్స్ యూనియన్ నాయకులు దూలం ప్రసాద్ ఏర్పాటు చేయటం జరిగింది. దాతలు ముందుకు వచ్చి ఈ చలివేంద్రానికి సహకరించి ప్రజలు దాహార్తిని తీర్చడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పెంటపాడు సిఐటియు మండల కమిటీ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సత్తి కోదండరాంరెడ్డి, కవల కృష్ణ, అలు సుబ్బారావు, బంకురు నాగేశ్వరరావు, పెనగంటి దుర్గ, దత్తు రాము, బేతా అప్పారావు, సలుమూరి సత్యనారాయణ, సిరపు గణేష్, గంటా కోటి, సిరపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 9 న శ్రీగిరి గిరి ప్రదక్షిణలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కాగలరు

**- భక్తులకు శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ విజ్ఞప్తి**



ఒంగోలు, నేటి శుభోదయ ::: వైశాఖ మాసం శుక్ల సప్తమి, మే 09వ తేదీ శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీగిరి ప్రదక్షిణ



కార్యక్రమం అత్యంత భక్తియుతంగా, శోభాయమానంగా జరుగుతుందని శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటలకు శ్రీగిరి పాదపీఠం



వద్దగల శ్రీ బాపూజీ గోశాల వద్ద గోపూజ నిర్వహించి భక్తులందరూ సామూహికంగా గోవింద నామస్మరణ చేస్తూ సుందరంగా అలంకరించిన పల్లకిలో శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులను వేంచేపు చేసి భక్తులు తమ భుజస్కంధాలపై మోస్తూ శ్రీగిరి గిరి ప్రదక్షిణతో నగరోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంతటి మహిమాన్వితమైన రోజున సకుటుంబ సపరివార సమేతంగా సామూహికముగా శ్రీవారి నామస్మరణ చేస్తూ శ్రీగిరి గిరి ప్రదక్షిణ చేసి స్వామివార్ల కృపకు పాత్రులు కావాల్సిందిగా కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం తెలిపారు.

# వెంకటదాసరపల్లిలో ‘చేపల’ చిచ్చు

### సీరియల్‌ను తలపిస్తున్న వేలం వివాదం!

పులిచెర్ల, మే 4,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లాలోని పులిచెర్ల మండలం వెంకటదాసరపల్లిలో చేపల చెరువుల వేలం వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతూ టీవీ సీరియల్‌ను తలపిస్తోంది. కాగితాల్లో లెక్కలు పక్కాగా ఉన్నా, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల తీరుపై గ్రామస్తులు భగ్గుమంటున్నారు. ఉన్నతాధికారుల జాడ లేకపోవడంతో కింది స్థాయి అధికారికి ఈ వ్యవహారం ప్రాణసంకటంగా మారి ఏకంగా సెలవు పెట్టే దాకా వెళ్లింది.

### అసలేం జరిగిందంటే..

గత ఏడాది నవంబర్‌లో గ్రామంలోని చెరువులు నిండటంతో అధికారులు చేపల పెంపకానికి వేలం పాట నిర్వహించారు. అయితే, నిబంధనల ప్రకారం వేలం జరగలేదన్నది గ్రామస్తుల ప్రధాన ఆరోపణ.

### గ్రామస్తుల వాదన

“గ్రామంలో ఎవరికీ చెప్పకుండా, కనీసం దండోరా కూడా వేయించకుండా గుట్టుచప్పుడు కాకుండా కొందరికే వేలం ఎలా ఖరారు చేస్తారు బహిరంగ వేలం వేయకపోవడం వల్ల పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి భారీగా గండిపడింది. ఇది అధికారుల నిర్లక్ష్యమే” అని వందలాది మంది గ్రామస్తులు మండిపడుతున్నారు. జనవరి నుంచి అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం జరగకపోవడంతో వారు పాకాల కోర్టును ఆశ్రయించారు.

### అధికారుల వివరణ

మరోవైపు పంచాయతీ అభివృద్ధి అధికారి రామకృష్ణ వాదన మరోలా ఉంది. “మేము నిబంధనల ప్రకారమే నడుచుకున్నాం. వేలం పాట ద్వారా వచ్చిన డబ్బును పంచాయతీ ఖాతాలోనే జమ చేశాం. ఇందుకు సంబంధించిన రికార్డులన్నీ మా దగ్గర పక్కాగా ఉన్నాయి” అని ఆయన స్పష్టం చేస్తున్నారు.



### రంగంలోకి పోలీసులు.. సీఐ ఎంట్రీ:

కోర్టు ఆదేశాల మేరకు సోమవారం పంచాయతీ కార్యాలయంలో పీడీవో రామకృష్ణ, గ్రామస్తుల మధ్య ఒక సమావేశం జరిగింది. అయితే సమస్య కొలిక్కిరాకపోగా వాతావరణం వేడెక్కడంతో.. కల్లూరు సీఐ జయరామయ్య, రొంపిచర్ల ఎస్ఐ మధుసూదన్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరు వర్గాల వాదనలు విన్న సీఐ జయరామయ్య.. రికార్డులు సక్రమంగా ఉన్నప్పటికీ, గ్రామస్తుల ఐక్యతను మరియు వారి అనుమానాలను పరిగణనలోకి తీసుకున్నారు.

### సీఐ జయరామయ్య సూచన:

“ఈ సమస్యను ఇక్కడితో ఆపండి, మరింత ఘర్షణ వాతావరణం సృష్టించొద్దు. వారం రోజుల్లోపు గ్రామస్తులు, వేలం పాట దారులు ఒకచోట కూర్చుని సామరస్యంగా ఈ వివాదానికి ముగింపు పలకాలి” అని ఆయన సూచించారు. అనంతరం ఆ మేరకు ఇరువర్గాల వారితో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయించారు.

### చేతులెత్తేసిన ఉన్నతాధికారులు..

తలపట్టుకున్న పీడీఓ!

ఇంతటి హైడ్రామా జరుగుతున్నా.. బాధ్యత తీసుకోవాల్సిన ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో స్థాయి అధికారులు ముఖం చాటేశారు. దీంతో పీడీఓ రామకృష్ణ ఒంటరిగా వందలాది మంది గ్రామస్తుల ప్రశ్నలకు బదులివ్వలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత నాలుగు నెలలుగా ఈ వ్యవహారం తనకు తలనొప్పిగా మారిందని, విధుల్లో ఏకాగ్రత చూపలేకపోతున్నానని.. తీవ్ర మనస్తాపంతో ఆయన దీర్ఘకాలిక సెలవులో వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

## స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశాభివృద్ధి

**- స్వదేశీ జాగరణ మంచ్ దక్షిణ భారత సంయోజకులు జగదీష్**



ఒంగోలు, నేటి శుభోదయ ::: స్వదేశీ వస్తువుల ప్రోత్సాహం, వినియోగం ద్వారానే భారతదేశం ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుందని, భారతీయులందరూ స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని స్వదేశీ జాగరణ్ మంచ్ దక్షిణ భారత సంయోజకులు శ్రీ జగదీష్ జీ తెలిపారు. స్థానిక వీఐపి రోడ్డు లోని బృందావనంలో సోమవారం జరిగిన స్వదేశీ జాగరణ మంచ్ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విదేశీ వస్తువులను ఉపయోగించటం వల్ల దేశంలో విదేశీ మారక ద్రవ్య నిలువలు తగ్గి రూపాయి విలువ పతనం అవుతుందని, భారతీయులందరూ స్థానిక ఉత్పత్తులను వినియోగిస్తే ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గి స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగాలు వస్తాయని, భారతీయులందరూ ఈ విషయంపై ఆలోచించి స్థానిక వస్తువులను, ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. విదేశీ కంపెనీలచే భారత ఆర్థిక వ్యవస్థ స్వతంత్రం రాక ముందు నుంచే దోపిడీకి గురి అయిందని, భారతీయ యువత విదేశీ వస్తువుల పై మోజు తగ్గించి స్వదేశీ వస్తువులను, ప్రోత్సహించడమే



కాకుండా, సేంద్రియ వ్యవసాయాన్ని కూడా అధికంగా చేపట్టాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రముఖ్ యుగంధర్ తెలిపారు. సేంద్రియ వ్యవసాయం స్థానిక వస్తువుల వినియోగంపై త్వరలో చర్చించి ఒంగోలులో స్థానిక వస్తువుల సంత నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా అందరం స్థానిక ఉత్పత్తులనే వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రాజేష్, నల్లమల్లి కోటి సూర్యనారాయణ, చలపతి రావు, గంధవళ్ళ బాలసుబ్రమణ్యం, రంగమన్నార్, ధర్మవరపు శ్రీనివాసులు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యను పరిష్కరించండి

**- సిపిఎం డిమాండ్**



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:చింతూరు మండలం కల్లేరు నుండి మదుగురు గ్రామానికి ఉన్న రహదారి హలో గోతులమ్మయంగా తయారై రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉందని, రోడ్డు సమస్యను పరిష్కరించి మధుగూరు సోరంగుంది గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు కారం సుబ్బారావు అన్నారు. సోమవారం నాడు రోడ్డు పరిస్థితిని పరిశీలించిన కారం సుబ్బారావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో, ఇప్పటి కూటమి ప్రభుత్వంలో అనేకమార్లు రోడ్డు సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని అన్నారు. గోతుల మయంగా ఉన్న ఈ రోడ్డు లో వేసవి కాలంలోనే అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని, ఇంకా వర్షాకాలం వస్తే రాకపోకలకు తీవ్రమైన అంతరాయం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సమస్య పరిష్కారాన్ని కృషి చేయాలని అన్నారు. లేనిపక్షంలో రెండు గ్రామాల ప్రజలతో ఐ టి డి ఏ ముందు ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ప్రకటన ఇచ్చిన వారిలో కారం మనోజ్,రమేష్, చిరంజీవి, సుమన్,సుబ్బారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలి


**-చింతూరు డివిజన్ ప్రచార కార్యదర్శి పోడియం లక్ష్మణ్**



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రచార కార్యదర్శి పోడియం లక్ష్మణ్ ఎటపాక మండలం ఎర్రగట్టు గ్రామం సందర్శించి గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ భూమి మీద హక్కు, ఈ అడవి మీద హక్కు ఆదివాసులకే సొంతం కాబట్టి ఇకనైనా అందరం కలిసి కట్టుగా హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని,ఆదివాసి హక్కులు మీద అవగాహన కలిగి ఉండాలని,మనయొక్క సంస్కృతి సంప్రదాయాలు, గ్రామ వ్యవస్థను కాపాడాలని, అలాగే మన గ్రామ దేవతలను,మనం పూజించే దేవతలను,మన భూమి పండుగలను కాపాడుకోవాలని కోరారు.ఆదివాసి పూర్వం గురించి నేటి యువతకు అందరూ తెలుసుకోవాలని, కనుమరుగవుతున్న ఆదివాసి జాతి గ్రామ వ్యవస్థను ఆదివాసి యువతి యువకులకు అవగాహన ఉండాలని, మనకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులను కాపాడుకుంటూ ఉండాలని లేకపోతే సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగైతే మన ఆదివాసి కుటుంబాలకు రిజర్వేషన్ రద్దయిపోయి మనం రోడ్డుమీద పడతామని హెచ్చరించారు.అంతేకాకుండా మన ఆచారాలు, మన అలవాట్లు, మన ఆట పాటలు కూడా మర్చిపోకూడదని మన పూర్వీకులు సాధించిన చట్టాలు కు గుర్తింపు వస్తుందని వివరించారు.ఈసమావేశంలో ఆదివాసి యూత్ పెద్దలు పరిశిక గంగు, పటేల్ పెనుబల్లి రాజు పూజారి సురేష్, ఏపారు సోడి శంకర్ మరియు పెద్దలు కాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర పరిశ్రమలో మకుటంలేని మహారాజు దాసరి నారాయణరావు

**-ఎ. పి. ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులు అంబటి మధుమోహన్ కృష్ణ**



విజయవాడ, మే 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సినిమా ఇండస్ట్రీలోని మహామహులతో పనిచేసి దర్శకరత్న బిరుదు పొందినఏకైక వ్యక్తి దర్శక రత్న డాక్టర్ దాసరి నారాయణరావు అని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులు అంబటి మధుమోహన్ కృష్ణ అన్నారు. సోమవారం ఎ. పి. ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ తాత మనవడు సినిమాతో ప్రారంభించి దాసరి అనేక సినిమాలకు నిర్మాతగా దర్శకునిగా చేసారని అన్నారు. ఎప్పుడు దాసరి నారాయణరావు ఇంటికి వెళ్లినా పది మంది అసిస్టెంట్ డైరెక్టర్లు ఉండేవారని, ఎంతో మందికి డైరెక్షన్ లో మెలకువలు నేర్పేవారని అన్నారు. చిత్ర పరిశ్రంలోనే మకుటంలేని మహారాజుగా వెలిగారని, అటువంటి వ్యక్తి మన మధ్యలేకపోవడం బాధాకరమని అన్నారు. ప్రొడ్యూసర్స్ ఈసి మెంబ ర్ అనగాని శ్రీనివాసరరావు మాట్లాడుతూ కష్టపడే వ్యక్తి ఆపదలో ఉంటే తాను ఉన్నానని వాడి బాధలను తెలుసుకుని వాటిని తీర్చే మనసున్న మంచి వ్యక్తి దాసరి నారాయణరావని అన్నారు. తన వద్ద పనిచేసే ప్రతి వ్యక్తి బాధలను తెలుసుకుని అది తన సమస్యగా భావించి పరిష్కరించే మనసున్న మనిషన్నారు. అటువంటి వ్యక్తులు నూటికి ఒకరిద్దరే ఉంటారని అన్నారు. తొలత ప్యానల్ సభ్యులందరూ ఘన నివాళి అర్పించారు.

## లారీని ఢీకొన్న అంబులెన్స్.. నలుగురి మృతి



శ్రీకాళహస్తి, మే 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తిరుపతి జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది.ఆగి ఉన్న లారీని అంబులెన్స్ ఢీకొన్న ఘటనలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. శ్రీకాళహస్తి సమీపంలోని ఓరందూరు హైవేపై ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదంలో మరో ఇద్దరికి గాయాలు కాగా.. వారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కోల్కతా నుంచి ఓ రోగిని చికిత్స నిమిత్తం బెంగళూరు అంబులెన్స్లో తరలిస్తుండగా.. ఓరందూరు వద్ద హైవే పక్కన నిలిపి ఉన్న లారీని వెనకనుంచి ఢీ కొట్టింది. అంబులెన్స్లో డ్రైవర్తో సహా ఆరుగురు ఉన్నట్లు తెలుస్తోంది.

## "గురుకుల విద్యార్థులకు ఎమ్మెల్యే బొలిశెట్టి అభినందనలు"



తాడేపల్లిగూడెం మే 4 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::పదో తరగతి పరీక్షల్లో 500పైగా మార్కులు సాధించిన పెద్ద తాడేపల్లి గురుకులం విద్యార్థులను శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అభినందించారు. స్థానిక విడిది కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గుర్తింపు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద తాడేపల్లి బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులు సాధించడం పట్ల సంతోషంవ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ రాజారావును అభినందించారు . విద్యార్థులు ఇదే కృషితో భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విద్యార్థులపై ఎన్నో ఆశలతో గురుకుల పాఠశాలలో చదివిస్తున్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## జోన్లను నిర్ధారించి నివేదికను సమర్పించండి: వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 4 (నేటి శుభోదయ):- జోన్లను నిర్ధారించి నివేదికను సమర్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. సోమవారం మధ్యాహ్నం ప్రధాన కార్యాలయంలోని తమ ఛాంబర్ లో స్ట్రీట్ వెండింగ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులు వ్యాపారం చేసుకునేందుకు గ్రీన్, అంబర్, రెడ్ జోన్ల నిర్ధారణ ఇప్పటికే వీధి వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు, ట్రాఫిక్ పోలీస్ వారి సమన్వయంతో తయారుచేసినందున, ఏమన్నా లోపాలున్నా మార్పు చేతుకులు ఉన్న తుది నివేదికను కమిటీ సమక్షంలో చర్చించి తమకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వీధి వ్యాపారస్తుల సర్వే ఈ వారంలో పూర్తిచేయాలని వీధి వ్యాపారస్తులకు స్వానిధి లోన్ల గురించి కేవలం అవగాహన కల్పించడమే కాకుండా వారికి సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, లైసెన్స్ లేని వీధి వ్యాపారస్తులు వీధిలో వ్యాపారం చేయకూడదని అన్నారు. వీధి వ్యాపారస్తులకు ఎటువంటి సమస్యనైనా కమిటీ సభ్యులు తమ వద్దకు తీసుకురావచ్చు అని, ఎటువంటి సమస్యనైనా పరిష్కరించే దిశగా టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు వివరిస్తారని తెలిపారు. విధి వ్యాపారస్తుల కమిటీ సభ్యులు వీధి వ్యాపారస్తులకు సంబంధించిన ఎటువంటి సమస్యనైనా కమిటీలో చర్చించి కమిటీ తీసుకున్న నిర్ణయాలను విధి వ్యాపారస్తులకు తెలియజేయాలని కమిషనర్ అన్నారు.ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) ఎం. విజయలక్ష్మి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్లు ప్రభుదాస్, కె. షమ్మీ, డిసిపి చంద్రబోస్, ఎసిపిలు రాంబాబు, మోహన్ బాబు, బ్రాంచ్ మేనేజర్ యం. సుధాకర్, కమిటి సభ్యులు అయిన వీధి వ్యాపారస్తులు ఎల్.వి. మూర్తిరావు చిప్పడ, వడ్లమూడి శ్రీనివాస్, నాగ వెంకట బాలకృష్ణ, షేక్ సబీర్, బొమ్మిసెట్టి జగన్మోహన్ రావు, కంకిపాటి రత్నకుమారి, పిల్లి నాగమల్లేశ్వరి తదితరులు , పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించాలి



విజయవాడ, మే 4 (నేటి శుభోదయ):- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఫిర్యాదును అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని అందించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే సమస్యను వారు ఎలా పరిష్కరిస్తున్నారు వంటి అంశాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాన్ని అందించాలని అన్నారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 18 ఫిర్యాదులు అందగా పట్టణ ప్రణాళిక కు సంబంధించినవి 8, ఎస్టేట్ 1 ఇంజనీరింగ్ 5, రెవెన్యూ విభాగం 3, 1.ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్)చంద్రశేఖర్, ఆర్ ఎఫ్ ఓ మల్యాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ, వి ఏ ఎస్ డి.హరీష్, బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీతోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సీట్లు కేటాయింపు-దేవస్థాన పాలక మండళ్లలో సభ్యులుగా అవకాశం-త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనాలు -విద్యతోనే కురుబలు శాసించే స్థాయికి... : మంత్రి సవిత-కుప్పం కోడెల్ల రాయస్వామి ఉత్సవంలో పాల్గొన్న మంత్రి సవిత**
**-ఆలయంలో ప్రత్యేక పూజలు**



కుప్పం, మే 4, ( అజయ్ నారగాని - నేటి శుభోదయ, ) టీడీపీతోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం లభిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు దేవస్థాన బోర్డు సభ్యులగానూ కురుబలకు అవకాశమివ్వనున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లా కుప్పం మండలం కేంద్రంలో జరుగుతున్న కోడెల్ల రాయస్వామి ఉత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆ లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కోడెల్ల రాయస్వామి ఉత్సవంలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. గతేడాది జరిగిన ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పాల్గోన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేసి, ఆలయ అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయల కల్పించారన్నారు. కురుబల తరఫున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ప్రాధాన్యం.

టీడీపీ ఆవిర్భావం నుంచి కురుబలకు రాజకీయ ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. 2014 సాధారణ ఎన్నికల్లోనూ కురుబలకు రెండు ఎంపీలు, ఒక ఎమ్మెల్యేగా సీట్లు ఇచ్చి గెలిపించుకున్నారన్నారు.కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అవకాశమిచ్చి ప్రోత్సాహిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కురుబల అధికంగా ఉన్నచోట్ల టీడీపీ తరఫున ఎన్నికల బరిలో దింపనున్నట్లు తెలిపారు. పలు దేవస్థాన బోర్డుల్లోనూ కురుబలకు సభ్యులుగా అవకాశమివ్వనున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇలా అన్నింటా కురుబలకు టీడీపీ ప్రోత్సాహంతో రాజకీయ ప్రాధాన్యం లభిస్తోందన్నారు. గుడికట్ల పూజారులకు త్వరలోనే గౌరవ వేతనాలు అందించనున్నామన్నారు. గుడి కట్ల దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

### విద్యతోనే శాసించే స్థాయికి.

విద్యతోనే అన్ని రంగాల్లోనూ ముందంజ వేయొచ్చునని, శాసించే స్థాయికి చేరుకోవొచ్చునని మంత్రి సవిత తెలిపారు. కురబలు తమ బిడ్డలకు ఉన్నత విద్య చదివించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థల్లో ఎన్నో సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. పేదలు, బీసీల విద్య కోసం అధిక నిధులు కేటాయిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో విద్యలో కురుబల రాణించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట ఎమ్మెల్సీ శ్రీకాంత్, కురబ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున. ఇతర కురుబ సామాజిక ప్రతినిధులు, వర్గీయులు అదిక సంఖ్యలో ఉన్నారు.



## తెలుగుతల్లి పార్క్ లో 10 లక్షల రూపాయలతో అదనపు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, మే 4 (నేటి శుభోదయ):- 63వ డివిజన్ ఉడా కాలనీ పరిధిలోని తెలుగు తల్లి పార్క్లో 10 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట పరికరాలు, ఆధునిక పార్క్ గేట్, సోలార్ లైట్లు, (ఐమాక్స్) లైట్ల ఏర్పాటుకు ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం లో ప్రజలు ఎదుర్కొన్న ప్రతి సమస్యకు పరిష్కారం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, 2024కు ముందు మరుగునపడిన అనేక సమస్యలను గుర్తించి, వాటిని దశలవారీగా పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని, ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి నేరుగా విజ్ఞప్తులు స్వీకరించి, వాటిని వేగంగా పరిష్కరించడం జరుగుతోందని. నియోజకవర్గంలోని పార్కులను సమగ్రంగా అభివృద్ధి చేస్తూ, వాటిని ప్రజలకు ఉపయోగకరమైన ప్రజా వనరులుగా మార్చుతున్నామని, ఓపెన్ జిమ్లు, వాకింగ్ ట్రాక్లు, పిల్లల ఆటపాట పరికరాలు, విశ్రాంతి కోసం బెంచీలు, సుందరమైన హరిత వాతావరణం వంటి సదుపాయాలు కల్పించడంతో పార్కుల వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, యువత ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు అవుతూ పార్కులను సమర్థంగా వినియోగించుకుంటున్నారని.తెలుగు తల్లి పార్క్కు సంబంధించి స్థానికులు సూచించిన అవసరాలను దృష్టిలో ఉంచుకుని సోలార్ లైట్లు, ఐమాక్స్ లైట్లు, యోగా ప్లాట్ఫామ్, అదనపు క్రీడా సదుపాయాలు వంటి అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు, ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని వెంటనే అమలు చేయడం తమ పాలన యొక్క ముఖ్య లక్షణమని.రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కడా నిలిపివేయకుండా గత 22 నెలల్లో సుమారు 350 కోట్ల మేర నిధులను సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేసినట్లు, రోడ్లు, డ్రైయిన్లు, పాఠశాలలు, పారిశుద్ధ్యం, ప్రజా భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమగ్ర అభివృద్ధిని సాధిస్తున్నామని ఉమా అన్నారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పోలీస్ పెట్రోలింగ్ను బలోపేతం చేసి ఈవ్ -టీజింగ్, గంజాయి వంటి సామాజిక సమస్యలను కట్టడి చేయడంలో విజయం సాధించామని, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించేలా పోలీస్ వ్యవస్థను చురుకుగా ఉంచామని. సెంట్రల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ (మోడల్) నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల సహకారం, సూచనలు తమకు మార్గదర్శకంగా ఉంటాయని, భవిష్యత్తులో కూడా ఇదే బాధ్యతతో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఉమా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మోదుగుల తిరుపతమ్మ, పైడి తులసి, డివిజన్ అధ్యక్షులు లబ్బా వైకుంఠం, ప్రధాన కార్యదర్శి కోలా శ్రీను, ఇంచార్జ్ మొత్కూరి కాసిం, బత్తుల కొండ, లబ్బా దుర్గా, ఎస్.కె మెహర్, దుర్గసి రాము, బాజీ, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ప్రారంభమైన జన గణన కార్యక్రమం వి.యం.సి కమిషనర్, చీఫ్ సెన్సెస్ ఆఫీసర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 4 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జన గణన కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైందని కమిషనర్, చీఫ్ సెన్సెస్ ఆఫీసర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జన గణన దేశ అభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని, సరైన డేటా ఆధారంగా ప్రభుత్వ విధానాలు రూపుదిద్దుకుంటాయని తెలిపారు. అధికారికంగా ఈ నెల 1 నుండి మొదలైనప్పటికీ ఎన్యుమరేటర్లు ఇళ్లను ఈ మూడు రోజులు మ్యాప్ చేసుకున్నారని, సోమవారం నుండి ప్రజల నుండి ప్రశ్నిత్తరాల ద్వారా జనగణన ప్రారంభించారని తెలిపారు. నగరంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ, కుటుంబ సభ్యుల వివరాలు, వృత్తి, విద్య, నివాస పరిస్థితులు తదితర సమాచారాన్ని సేకరించేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన గణకులు సేకరిస్తారని అన్నారు. ప్రజలు గణకులకు పూర్తి సహకారం అందించి, సరైన సమాచారం ఇవ్వాలని కమిషనర్ విన్నవించారు.

## సింగ్నగర్లో చిన్ని గణ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ప్రారంభించిన బొండా సిద్ధార్థ

విజయవాడ, మే 4 (నేటి శుభోదయ):- అజిత్ సింగ్నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన చిన్ని గణ క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ సీజన్ - 2 కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ ప్రారంభించారు.ఈ సందర్భంగా టోర్నమెంట్లో పాల్గొన్న జట్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ టాస్ నిర్వహించారు. అనంతరం కొద్దిసేపు క్రికెట్ ఆడుతూ వారిని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ సింగ్నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ప్రీమియర్ క్రికెట్ లీగ్ రెండో సీజన్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వేసవి సెలవుల్లో యువతకు, పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంచే ఇటువంటి కార్యక్రమాలు అత్యంత అవసరమని తెలిపారు.హాకీ, క్రికెట్, ఫుట్బాల్, బాస్కెట్బాల్ వంటి అన్ని క్రీడలను ప్రోత్సహించడం అవసరమని, క్రీడల ద్వారా పిల్లల్లో స్పోర్టివ్ స్పిరిట్ పెంపొందుతుందని చెప్పారు. ఫిట్నెస్తో పాటు పోటీ పరీక్షల్లో కూడా విజయం సాధించేందుకు క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్లో బాంబే కాలనీ, సింగ్నగర్, పాయకాపురం ప్రాంతాల నుంచి సుమారు 60 జట్లు పాల్గొనడం అభినందనీయమని తెలిపారు, దాదాపు 10 రోజులపాటు హార్డ్ టెన్నిస్ బాల్తో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్లు నిర్వహించడం మంచి ప్రయత్నమని అన్నారు.ఇటువంటి ప్రీమియర్ లీగ్లను భవిష్యత్తులో మరింత ప్రోత్సహించేందుకు పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే స్టేడియంను అభివృద్ధి చేసి, ప్రామాణిక క్రికెట్ వేదికగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా బాస్కెట్బాల్, ఫుట్బాల్, త్రోబాల్ వంటి ఇతర క్రీడల్లో కూడా యువత, ముఖ్యంగా మహిళలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతిభ ఉన్నవారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేసి, పాల్గొన్న అన్ని జట్ల సభ్యులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు, గెలుపోటములను స్పోర్టివ్ స్పిరిట్తో స్వీకరించాలని సూచించారు.

## జలధార కార్యక్రమంలో ప్రతి చెరువు సరిహద్దుల గుర్తింపు తప్పనిసరి చేయాలి

**-చెరువుల ఆక్రమణల తొలగింపులో క్షేత్రస్థాయి యంత్రాంగం విఫలం**
**-జేసీ సేతు మాధవన్తో మాలతి కృష్ణమూర్తి నాయుడు చర్చ**



విజయనగరం, మే 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) నీటి ప్రాధాన్యతను గుర్తించి ప్రభుత్వం 'నీరు-చెట్టు' నుంచి నేటి 'జలధార' వరకు అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, క్షేత్రస్థాయిలో చెరువులు పెద్దఎత్తున ఆక్రమణలకు గురవుతున్నాయని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మరశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 8000లకు పైగా చెరువులు ఆక్రమణలు, నిర్వహణ లోపంతో ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని, ఇది భవిష్యత్తుకు పెనుముప్పు అని తెలిపారు.'జలధార' కార్యక్రమంలో భాగంగా ప్రతి చెరువు సరిహద్దులను తక్షణమే గుర్తించాలని, ఆక్రమణలను తొలగించి, సరిహద్దుల వెంబడి కందకాలు తవ్వి, మొక్కలు నాటాలని ఆయన కోరారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు చెరువుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయవచ్చని సూచించారు.స్పందించిన జేసీ సేతు మాధవన్, ఇప్పటికే కిందిస్థాయి అధికారులకు చెరువుల ఆక్రమణల తొలగింపుపై ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. త్వరలోనే జిల్లాలోని ప్రతి చెరువును గుర్తించి, సరిహద్దులను ఏర్పాటు చేసి పరిరక్షిస్తామని హామీ ఇచ్చారని మాలతి కృష్ణమూర్తి నాయుడు వెల్లడించారు.



## "స్విమ్మింగ్ పూల్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు

**పిల్లల భద్రతపై తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత: కమిషనర్**



తాడేపల్లిగూడెం మే 4 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: తాడేపల్లిగూడెం 32వ వార్డు కడకట్లలోని "బొలిశెట్టి శ్రీనివాస్" స్విమ్మింగ్ పూల్ను సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎం. యేసుబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్విమ్మింగ్ పూల్లో జరుగుతున్న స్విమ్మింగ్ శిక్షణ, నీటి శుద్ధత, ఫిల్ట్రేషన్ ప్లాంట్ పనితీరు, లైఫ్గార్డ్ల విధులు, భద్రతా ప్రమాణాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం 3 నెలలు వరకు స్విమ్మింగ్ పూల్లో ట్రైనింగ్ పీరియడ్ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని సిబ్బంది వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "మీ పిల్లలు - మీ బాధ్యత" అని తల్లిదండ్రులను జాగ్రత్తలు సూచించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను తల్లిదండ్రులు లేదా సంరక్షకుల పర్యవేక్షణ లేకుండా స్విమ్మింగ్ పూల్కు పంపవద్దని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.త్వరలో ప్రైవేటీకరణలి: స్విమ్మింగ్ పూల్ నిర్వహణను మరింత మెరుగుపరచడానికి, నాణ్యమైన సేవలు అందించడానికి త్వరలో ప్రైవేటు సంస్థలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించే యోచనలో ఉన్నామని కమిషనర్ వెల్లడించారు. స్విమ్మింగ్ పూల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీటి నాణ్యత ప్రతిరోజు పరీక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.

## పశ్చిమ బెంగాల్లో బీజేపీది చారిత్రాత్మక విజయం..!

**బీజేపీ విజయంతో 'కంబాల' శిబిరంలో సంబరాలు.!!- జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ ఏ-1గా నియమించడం ఆనందంగా ఉంది.. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె):దేశంలో సంచలనం కలిగిస్తూ సోమవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడంతో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు సంబరాలు జరుపుకున్నారు. ఉదయం నుంచి లే అవుట్ లో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటుచేసి, నాయకులు, కార్యకర్తలతో కంబాల శ్రీనివాసరావు ఫలితాలను వీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ..... పార్టీలో తాను చేసిన సేవలకు అధిష్టానం గుర్తించి, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 నియమించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తాను బీఎల్ఏ-1 గా 248 మందిని వర్క్ షాపు నిర్వహించి, బీఎల్ఏ-2 గా నియమించడం జరిగిందన్నారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. పశ్చిమ బెంగాల్లో బీజేపీది చారిత్రాత్మక విజయం అన్నారు. పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జి దురాగతాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈరోజు దేశం ఇంత సురక్షితంగా ఉందంటే నరేంద్ర మోడీయే కారణమన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో కూడా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందన్నారు. అనంతరం మూడు రాష్ట్రాల పార్టీ విజయం సాధించడంతో కంబాల శ్రీనివాసరావు కేక్ కటింగ్ నిర్వహించి, నాయకులు, కార్యకర్తలలు, ప్రజలు, అధికారులకు స్వీట్లు పంపిణీ చేశారు. టపాసులు కాల్చి, డాన్సులు వేస్తూ, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీఎండీ లే అవుట్ నుంచి తీన్మార్ టప్పులతో దేవిచౌక్ మీదగా గోకవరం గ్రామశివారు వరకు ర్యాలీ నిర్మించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు'లో ఇళ్ల పట్టాల సర్వే ప్రారంభం ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మే 4 (నేటి శుభోదయ):- తూర్పు నియోజకవర్గంలో కొండ ప్రాంతాలు, ఆక్రమిత ప్రాంతాల్లో ఇళ్లు నిర్మాణం చేసుకున్నవారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటోందని, ఈ సర్వే సోమవారం నుంచి ప్రారంభమైనదని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వెల్లడించారు. సోమవారం తూర్పులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఇళ్ల పట్టాల మంజూరుకు ముందస్తు సర్వేకు సంబంధించిన కరపత్రాన్ని గద్దె రామమోహన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మూడు నెలల్లో విజయవాడ కొండ, అక్రమిత ప్రాంతాల్లోని వారికి ఇళ్ల పట్టాలు మంజూరుకు చర్యలు తీసుకొనవలసినదిగా కలెక్టరు ను ఆదేశించారని తెలిపారు. పట్టాల మంజూరుకు అవసరమైతే క్లాసిఫికేషన్లో మార్పులు చేసి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఎన్.టి.ఆర్. జిల్లా కలెక్టరు సర్వే కొరకు ప్రభుత్వ అధికారులను నియమించారని, వారి ప్రక్రియ సోమవారం నుండి ప్రారంభమైనదని వెల్లడించారు. సర్వే టీం ఇంటికి వచ్చినపుడు వారికి సరైన సమాచారాన్ని అందించి, వారు కోరిన పత్రాల జిరాక్స్ లను సమర్పించాలని సూచించారు. తమ స్థలానికి చెందిన పట్టాలు, స్థలం చేతులు మారిన వివరాల డాక్యుమెంట్లు, ఇంటి పన్ను రసీదు, నీటి పన్ను రసీదు, కరెంటు బిల్లు, ఇంటి ఫోటో, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలను సిద్ధం చేసుకోవాలని గద్దె తెలిపారు. ఇందు కోసం స్థానిక కూటమి నాయకులందరూ అధికారులకు, ప్రజలకు అనుసంధానంగా ఉంటారని చెప్పారు. ప్రభుత్వ అధికారులు తమ ప్రాంతానికి ఎపుడు వస్తారనే విషయాన్ని స్థానిక కూటమి నాయకులు వద్ద నుండి ముందుగానే తెలుసుకొని తమ పత్రాలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఉద్యోగ, వ్యాపార పనులకు వెళ్లేవారు పై పత్రాలను ఇంటిలోని వారికి అందజేసి వెళ్లాల్సిందిగా కోరారు. అధికారులు ఏమేమి సమాచారం కోరతారు అనే నమూనాను కూడ స్థానిక నాయకుల నుండి పొందవచ్చునని గద్దె తెలిపారు. ప్రభుత్వ అధికారులు వచ్చినపుడు వారికి సహకరించి పై పత్రాలు సిద్ధంగా ఉంచితే సర్వే పని త్వరితగతిన పూర్తవుతుందని, తద్వారా ఇళ్ల పట్టాల మంజూరు ప్రక్రియ వేగవంతమవుతుందని గద్దె చెప్పారు. 2014 నుంచి 2019 వరకు, ఆ తదుపరి 2024 నుంచి ఇళ్ల పట్టాల మంజూరు కొరకు ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, ఈనాటికి ఇళ్ల పట్టాల సమస్య పరిష్కారం దిశగా వెళుతోందని, దీనిని కూడ కొందరు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమములో ముమ్మనేని ప్రసాద్, పడాల గంగాధర్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, దాసరి గేబ్రియేల్, తాడి బాబూరావు, బచ్చులకూరి విజయకుమార్, నందిపాటి దేవానంద్, రేపాలకుల శ్రీను, పడాల వాసు, పీరుబాబు, హయత్ ఖాన్, గోగుల ఏసు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీమాతంగి దేవి దేవస్థానం భూమి పూజ

**హోమమును వెలిగించిన మేయర్ గంగాడ సుజాత**

ఒంగోలు, నేటి శుభోదయ ::: ఒంగోలు నగర పరిధిలోని 16వ డివిజన్ చెరువుకొమ్ము పాలెం గ్రామంలో మే 4వ తేదీ, సోమవారం ఉదయం శ్రీమాతంగి దేవి దేవస్థానం నిర్మాణ పనులకు ఆలయ నిర్మాణ కమిటీ శ్రీకారం చుట్టారు. నిర్మాణ పనులలో భాగంగా కడప జిల్లా లక్కిరెడ్డిపల్లి లోని శ్రీ మాతంగి మహాపీఠం పీఠాధిపతి మాతంగి నందగిరి స్వామి నేతృత్వంలో శ్రీ విఘ్నేశ్వర పూజ, భూమి పూజ మరియు అష్ట దిక్పాలకుల స్థాపన చేశారు. హోమగుండమును ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత వెలిగించారు. హోమక్రతువులో జడ సుధాకర్, తాటిపర్తి సురేష్, తాటిపర్తి రవికుమార్, జడ శ్రీనివాసులు, జడ రవికుమార్ లు పాల్గొన్నారు. హిందూ చైతన్య వేదిక జిల్లా సహ కన్వీనర్ దగ్గుమాటి వెంకారెడ్డి ఆర్ఎస్ఎస్ నుంచి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.మాతంగి నందగిరి స్వామీజీ మాట్లాడుతూ మాతంగి దేవి సరస్వతీ దేవి యొక్క తాంత్రిక రూపంగా పరిగణించబడతారని. జ్ఞానం, వాక్కు, సంగీతం మరియు కళలకు అధిదేవతగా ఆమెను కొలుస్తారని. సాధారణంగా పచ్చని రంగులో, అత్యంత ఉగ్రరూపంలో దర్శనమిచ్చే ఈమెను రాజశ్యామల అని కూడా పిలుస్తారని అమ్మవారి గురించి వివరించారు. కార్యక్రమంలో పరిసర ప్రాంత హిందూ బంధువులు పాల్గొన్నారు.

## రీ సర్వే 2.0తో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్యే కృష్ణప్రసాదు**



విజయవాడ, మే 4 (నేటి శుభోదయ):- రీ సర్వే 2.0తో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతుల హక్కులు రక్షించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామంలో సోమవారం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మీ భూమి--మీ హక్కు" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రభుత్వ రాజ్యముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను అధికారులు, కూటమి నేతలతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ, భూమిపై రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం "మీ భూమి--మీ హక్కు" కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఈ పట్టాదారు పాసు పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ప్రభుత్వ రాజ్యముద్రతో జారీ చేసిన పాసు పుస్తకాల వల్ల రైతులకు బ్యాంకు రుణాలు, వ్యవసాయ పెట్టుబడులు సులభంగా లభిస్తాయని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు అందుకున్న రైతులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

## వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసుపుస్తకాలు

**రైతులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే కృష్ణప్రసాదు**



విజయవాడ, మే 4 (నేటి శుభోదయ):- గత ప్రభుత్వం సృష్టించిన భూ వివాదాలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందని, ఇందులో భాగంగా ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.రెడ్డిగూడెం మండలంలోని రుద్రవరం గ్రామంలో ప్రభుత్వ రాజముద్రతో రూపొందించిన 1196 పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సోమవారం రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. రెవెన్యూ శాఖలో కూటమి ప్రభుత్వం ఎన్నో మార్పులు, సంస్కరణలు తెచ్చిందన్నారు. భూ యజమానులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు అందచేసినప్పుడు రైతులు ఎంతో సంతోషిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 21.23 లక్షల పాసు పుస్తకాల పంపిణీ పూర్తి చేశారన్నారు. 2027 మార్చి నాటికి రీసర్వే 2.0 ప్రక్రియ ముగించి 1.12 కోట్ల పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆటో మ్యూటేషన్ తరువాత పట్టాదారు పాస్ పుస్తకాన్ని నేరుగా రైతుల ఇంటికే పంపుతారన్నారు. భూమే ప్రాణంగా, జీవితంగా, భవిష్యత్ గా భావించే రైతులకు భూ వివాదాలు లేకుండా చేసి, వారికి భద్రత, భరోసాను కల్పిస్తామన్నారు. రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ' కింద మైలవరం నియోజకవర్గంలో సుమారు 30 వేల మంది రైతులకు మూడు విడతల్లో రూ.56.62 కోట్లు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



విజయవాడ, మే 4 (నేటి శుభోదయ):- కొండపల్లిలో కొలువుదీరిన భక్తుల కొంగు బంగారమైన శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఈ మహోత్సవ వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సోమవారం పాల్గొన్నారు. ఆలయంలో దేవతా మూర్తులను దర్శించుకొని. ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనురాధా నక్షత్రయుక్త వృషభ లగ్నంలో ప్రతిష్టా మహోత్సవాలను కన్నులపండువగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి మహా సంప్రోక్షణ, ఆదిత్యాది నవగ్రహ పునః ప్రతిష్ట, నాగరాజు, గణేశుల నూతన విగ్రహాలను ప్రతిష్టించారు.ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 15 మంది గుడివాడ నియోజకవర్గ టీడీపీ నాయకుల ర్యాలీ కేసు కొట్టివేత



గుడివాడ, మే 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అమరావతి రాజధాని రైతుల ఉద్యమానికి మద్ధతుగా మూడు రాజధానులు వద్దు ఒక రాజధానే ముద్దు అనే నినాదంలో గుడ్లవల్లేరు సెంటరులో ర్యాలీ నిర్వహిస్తున్న గుడివాడ నియోజకవర్గ టీడీపీ నాయకులు రావి వెంకటేశ్వరరావు, కొసరాజు బాపయ్యచౌదరి, రాయళ్ల ప్రభాకరరావు, బోయిన వెంకటేశ్వరరావు, పంచుమర్తి కోటేశ్వరరావు, కళ్యాణపు నవాబు, షేక్ నాగుల్ సైదా, బస్స శ్రీరామచంద్రమర్తి, శీరం నాగ రమేష్, కాటూరి గంటయ్య, అడుసుమిల్లి రామ్మోహనరావు, పెన్నేరు రమేష్‌బాబు, పామర్తి సత్తిబాబు, పామర్తి గోపాలకృష్ణ, పామర్తి నాగ అనిల్‌బాబులపై 2021వ సంవత్సరం జనవరి 9వ తేదీన గుడ్లవల్లేరు పోలీసు వారు కేసు నమోదు చేశారు. గుడివాడ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణకు రావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల తరపున ప్రముఖ న్యాయవాది కంభంపాటి రవి వాదనలు వినిపించడంతో సోమవారం ఫస్ట్‌క్లాస్ కోర్టులో కేసును కొట్టివేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా అకారణంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై పెట్టిన కేసులను బలంగా వాదించి విజయం చేకురుస్తున్న గుడివాడ ప్రముఖ న్యాయవాది కంభంపాటి రవిని, జూనియర్ లాయర్ గుదే విలియమ్స్‌ను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## మూడు రాష్ట్రాలలో బిజెపి విజయ దిందుభి

**విస్సన్నపేట బస్టాండ్ సెంటర్లో భారతీయ జనతా పార్టీ విజయోత్సవ సంబరాలు**



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్)భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆదేశాల మేరకు విస్సన్నపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గంగిశెట్టి మధు ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ పుదుచ్చేరి అస్సాం రాష్ట్రాలలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా విస్సన్నపేట బస్టాండ్ సెంటర్లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ 2014 నుంచి మోడీ సారధ్యంలో భారతీయ జనతా పార్టీ అప్రతిహాత జైత్రయాత్ర మొదలైంది. 2029 లో కూడా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోనే ప్రభుత్వం ఏర్పడుతుందని, దేశంలోని ప్రజలందరూ మోడీ గారి నాయకత్వాన్ని సమర్థిస్తున్నారని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ నూతన ఉత్తేజంతో తెలుగు రాష్ట్రాల్లో కూడా బిజెపి అధికారంలోకి వచ్చేలా పనిచేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసి డైరెక్టర్ అబ్బినేని చంద్రశేఖర్,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తోకల శంకర్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యురాలు తోకల సుమ,ఎస్సీ మోర్చా ఎన్టీఆర్ జిల్లా మీడియా కన్వీనర్ మేడా కమలాకర్,సోషల్ మీడియా కో కన్వీనర్ పులపాక బాబు,మైనారిటీ మోర్చా జిల్లా కార్యదర్శి తాజుద్దీన్, జిల్లా ఓబీసీ నాయకులు పిల్లి యలమందరావు,గంజినబోయిన వీరభద్రరావు,బిజెపి సీనియర్ నాయకులు యశోద సుందర రావు, బిజెపి మండల ఉపాధ్యక్షులు దుర్గ, ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్,పూర్వ మజ్దూర్ మోర్చా రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు పిచ్చయ్య, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు

## బెంగాల్ లో బి జె పి విజయం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కల

**ఎన్డీఏ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన పాయం వెంకయ్య**



చింతూరు, నేటి శుభోదయ ::: బెంగాల్ లో బి జె పి ఎన్నికల్లో గెలవడం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కల అని, దేశంలో యన్ డి ఎ విజయం పట్ల గిరిజన మోర్చా నాయకులు పాయం. వెంకయ్య, చింతూరు మండల మాజీ అధ్యక్షులు డివిఎస్ఎస్ రమణారెడ్డి( చిట్టిబాబు )ఒక ప్రకటనలో హర్షం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోమ్ శాఖ మంత్రి అమిద్ షా నాయకత్వంలో ఈ ఎన్నికల ఫలితాలు విభజన వాదులకు మంచి గుణపాఠం నేర్పిందన్నారు. దక్షిణాదికి అన్యాయం అంటూ గగ్గోలు పెట్టిన అక్కడ నాయకులకి మంచి గుణపాఠం ప్రజలు ఓట్లు రూపంలో తెలియజేశారన్నారు .కార్యకర్తల పోరాటం వల్లే బెంగాల్లో బిజెపికి అధికారం అలాగే తెలంగాణలో కూడా అతి త్వరలో బిజెపి రావడం తథ్యం మోడీ నాయకత్వంపై విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం దేశ ప్రజలు ఎన్డీఏ కు మద్దతు తెలుపుతున్నారన్నారు. అనేదానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమని,ఈ ఫలితాలు చారిత్రాత్మక ప్రజా తీర్పు భారత్ కోసం ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు.సబ్ కా సాద్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ ఇది ఎన్డీఏ స్ఫూర్తి,ఈ ఫలితాలు వికసిత భారత్ కు మరింత బలోపేతం చేస్తాయన్నారు.ఎక్కడ ఎన్నిక జరిగిన బిజెపి దే గెలుపు నీతి నిజాయితీతో అవినీతి రహిత పాలన సాగుతున్నందునే దేశంలో ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారు. అని భారతీయ జనతా పార్టీ నాయకులు పాయం వెంకయ్య, చింతూరు మండల మాజీ అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి( చిట్టిబాబు )తో పాటు కట్టం ముత్తయ్య, మడివి కన్నారావు, శ్యామల లక్ష్మణ్ రావు, జోగారావు, మడివి చందు తదితరులు పాల్గొన్నారు.

## బివి రత్నానికి దాసరి సాఫల్య పురస్కారం



విస్సన్నపేట : నేటి శుభోదయ (ప్రతినిధి కమలాకర్)జాతీయ చిత్ర పరిశ్రమకు మళ్ళీ గౌరవం తీసుకొచ్చేలా టాలీవుడ్డు దాసరి ఫిలిమ్ ఫెస్టివల్ ఘనంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో నిర్వహించబడినది ఈ వేడుకలో సినీరంగానికి విశిష్ట సేవలు అందించిన బి వి రత్నం కు దాసరి జీవిత పురస్కారమును ప్రముఖ దర్శకులు చంద్రమహేష్ చేతులమీదుగా రవీంద్రభారతి వేదికగా అందించటం జరిగినది ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు,కళాభిమానులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు బివి రత్నం విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలో కుగ్రామంలో జన్మించి చిన్నప్పటి నుండి కళా తృష్ట కలిగి సిత్ర కథనాలు వ్రాస్తూ అనేక వేదికలపై వారు రాసిన కథలను ప్రదర్శిస్తు జన జాగృతి కలిగించే అనేక లఘు చిత్రాలకు కథ పాటలు మాటలు స్క్రీన్ ప్లే డైరెక్షన్ చేసి గతంలో ఎన్నో అవార్డులు సాధించటం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే వారి జీవిత ప్రయాణం సుధీర్గం అంచాలంచెలుగా ఎదుగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకొని శ్రీ శ్రీ శిష్యుడిగా కీర్తిని సాధించటం అభినందనీయం ఈ రోజు దాసరి జీవిత పురస్కారం సాధించిన బీవీ రత్నం కు యావత్ ప్రజలు అభినందనలు శుభాకాంక్షలు తెలియచేసారు మునుముందు కూడా మరెన్నో ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని కోరుకుందాం

## వాహనాలను తనిఖీ చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి బి వి రంగారావు



బాపట్ల నేటి శుభోదయమే 4 :బాపట్ల పట్టణం టీచర్స్ కాలనీ హైవే రోడ్డు వద్ద సోమవారం సాయంత్రం బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డిబివి రంగారావు వాహనాల తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాలను విస్తృతంగా తనిఖీ చేయటం జరిగింది. మోటార్ వాహన చట్టంపై అవగాహన కల్పించి వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలు ఉండాలని పేర్కొన్నారు. రహదారి భద్రత నియమనిబంధనలు విధిగా పాటించాలని, వాహనాలను కండిషన్‌లో నడపాలని, అన్నారు. ఆటోల్లో సంఖ్యకు మించి ఎక్కించరాదని, సరుకు రవాణా వాహనాల్లో మనుషులను ఎక్కించరాదని, అధిక బరువు వేయరాదని పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు .

## భారతీయజనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంబరాన్నంటిన విజయోత్సవ సంబరాలు




విజయవాడ, మే 4 (నేటి శుభోదయ):-పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ సాధించిన అఖండ విజయాలకు సంకేతంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు అంబరాన్నంటాయి.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ , రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ నాయకత్వంలో జిల్లా పదాధికారులు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి ,స్వీట్లు తినిపించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొమ్మదేవర రత్నకుమారి మాట్లాడుతూ 5 రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 3 రాష్ట్రాలలో విజయం ఒక చరిత్రాత్మక విజయంగా అభివర్ణించారు ఈ విజయానికి కారణం మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలతో పాటు సామాన్య ప్రజలు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక పథకాలను అమలు చేయటం ప్రధాన కారణం అని అన్నారు. ఈ విజయంతో బెంగాల్ తల్లి సంతోషిస్తుంది. బెంగాల్ అవినీతి పాలన అంతం అయ్యి, ప్రజా పాలన ప్రారంభం అయ్యింది. ఇప్పటి నుంచి పశ్చిమ బెంగాల్ రాష్టం మోదీ పాలనలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, పశ్చిమ బెంగాల్ విజయం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ కు అంకితం అని రత్నకుమారి అన్నారు.ఈ కార్యక్రమంలో భూపతిరాజు శ్రీనివాసవర్మ స్వయంగా డప్పు వాయించి కార్యకర్తలలో రెట్టింపు ఉత్సాహాన్ని నింపారు.

## పశ్చిమ బెంగాల్ లో కమల వికాసం
## బాపట్లలో బీజేపీ శ్రేణుల ఘనంగా విజయ సంబరాలు



బాపట్ల నేటి శుభోదయమే 4:ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయడంపై బాపట్ల పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. సోమవారం వెలువడిన ఫలితాల్లో అసోం, పుదుచ్చేరి రాష్ట్రాలలో అధికారాన్ని విజయవంతంగా నిలబెట్టుకోవడంతో పాటు, పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతూ బీజేపీ అఖండ మెజారిటీతో విజయదుందుభి మోగించింది. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని బాపట్ల పట్టణ అధ్యక్షుడు బాల నారాయణ ఆధ్వర్యంలో స్థానిక భావనారాయణ స్వామి దేవాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మామిడి రమేష్ కుమార్ మాట్లాడుతూ, బెంగాల్ ప్రజలు అభివృద్ధిని కాంక్షించి, దుష్ట రాక్షస పాలనపై విసుగు చెంది బీజేపీ వైపు మొగ్గు చూపారని, ఈ విజయంతో రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడిన రోహింగ్యాలను తరిమికొట్టి శాంతిభద్రతలు నెలకొల్పుతామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరితో పాటు అస్సాంలోనూ పార్టీ సత్తా చాటడం పట్ల శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్రా రామకృష్ణ, రూరల్ మండల అధ్యక్షుడు పేరీ రెడ్డి, మువ్వల శ్రీనివాసులు, రత్తయ్య, నాళం నరేష్, సుజిత్, ఫణి రాజశయన్, రాజ్యలక్ష్మి, కృష్ణప్రియ, బాలాజీ, విజయ్, ఆవుల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరాజు, అనిల్, శివాజీ మరియు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం



పులిచెర్ల, మే 4 (నేటి శుభోదయ): రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన ధ్యేయమని టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి అన్నారు. సోమవారం పులిచెర్ల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సోమల, సదుం, పులిచర్ల, రొంపిచర్ల మండలాలకు చెందిన వెలుగు సంఘమిత్రలకు ప్రభుత్వం తరపున ఉచితంగా స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను సాంకేతికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. సంఘమిత్రలు తమ విధులను మరింత వేగంగా, పారదర్శకగా నిర్వహించేందుకు ఈ ఫోన్లు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఫలం లబ్ధిదారులకు చేరేలా సంఘమిత్రలు కృషి చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వం పంపిణీ చేసిన స్మార్ట్ ఫోన్లను సంఘమిత్రలు దుర్వినియోగం చేయకుండా, మహిళా సంఘాల బలోపేతానికి మరియు ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల అధికారులు, టీడీపీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో వెలుగు సంఘమిత్రలు పాల్గొన్నారు.

## నా అంచనాపై నవ్వారు.. కానీ నిజమైంది

**ప్రదీప్ గుప్తా తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో**

**దళపతి విజయ్ నేతృత్వంలోని 'టీవీకే' పార్టీ ఊహించని రీతిలో దూసుకుపోతోంది.**



తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ నేతృత్వంలోని 'టీవీకే' పార్టీ ఊహించని రీతిలో దూసుకుపోతోంది. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ విజయ్ ప్రభంజనం సృష్టిస్తుండటంతో, ఎగ్జిట్ పోల్స్ కింగ్ ప్రదీప్ గుప్తా సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయ్ పార్టీకి వందకు పైగా సీట్లు వస్తాయని తాను చెబితే అందరూ హేళన చేశారని, కానీ ఇప్పుడు అదే నిజమైందని ఆయన గుర్తు చేశారు. డేటా సైన్స్ నమ్ముకుంటే వచ్చే ఫలితాలు ఇలాగే ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆ వివరాలు చూద్దాం.. హౌరా బ్రిడ్జ్ ఘటనే మమత ఓటమికి నాంది.. అప్పుడు అందరూ నవ్వారు.. కానీ ఇప్పుడు: యాక్సిస్ మై ఇండియా చీఫ్ ప్రదీప్ గుప్తా మాట్లాడుతూ.. "తమిళనాడులో విజయ్ పార్టీ 98కి పైగా స్థానాల్లో గెలుస్తుందని మా ఎగ్జిట్ పోల్స్‌లో అంచనా వేసినప్పుడు రాజకీయ విశ్లేషకులు, ప్రత్యర్థి పార్టీల వారు నవ్వారు. అసలు అనుభవం లేని పార్టీకి అన్ని సీట్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. కానీ చివరకు మా అంచనాలే అక్షర సత్యాలయ్యాయి" అని చెప్పుకొచ్చారు. 105 స్థానాల్లో టీవీకే ఆధిక్యంలో ఉండటం చూస్తుంటే, తాము నమ్మిన డేటా సైన్స్ మరోసారి గెలిచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ూశ్రీంశీ =ఘుఽ - గర్ల్‌ఫ్రెండ్ కల్చర్‌కి దీజజ× చెక్.. ఈ ఐదుగురు క్రికెటర్లే కారణం! ూఽజవతీఅంవఎవత్ యువత మరియు మహిళల అండ: ఈ ఎన్నికల్లో 18 నుంచి 39 ఏళ్ల మధ్య ఉన్న యువత విజయ్‌కు బ్రహ్మరథం పట్టారని సర్వేలు చెబుతున్నాయి. ప్రతి 10 మంది యువకులలో ఏడుగురు విజయ్ పార్టీకే ఓటు వేశారని ప్రదీప్ గుప్తా విశ్లేషించారు. కేవలం యువత మాత్రమే కాదు, మహిళా ఓటర్లు కూడా పెద్ద సంఖ్యలో టీవీకే వైపు మొగ్గు చూపారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో విజయ్ హవా స్పష్టంగా కనిపించిందని, అవే ఈ భారీ ఆధిక్యానికి ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. 60 ఏళ్ల రాజకీయానికి చెక్: తమిళనాడును దాదాపు 60 ఏళ్లుగా పాలిస్తున్న డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు విజయ్ గట్టి షాక్ ఇచ్చారు. టీవీకే పార్టీకి ఏకంగా 35 శాతం ఓటు షేర్ రావడం అంటే మామూలు విషయం కాదు. చాలా మంది విజయ్ కేవలం కింగ్ మేకర్ అవుతారని భావిస్తే, ప్రదీప్ గుప్తా మాత్రం ఆయన 'కింగ్' అవుతారని బల్లగుద్ది మరీ చెప్పారు. అన్నట్టుగానే ఇప్పుడు టీవీకే సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించి, అధికారం దిశగా అడుగులు వేస్తోంది.. ఏ సీటు వదలుకుంటారు ఎవరిని తన ప్లేసులో పోటీచేయిస్తారు తమిళనాట మొదలైన సంబరాలు: ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం విజయ్ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తుండటంతో టీవీకే శ్రేణులు పండుగ చేసుకుంటున్నాయి. డేటా సైన్స్‌ను నమ్ముకుని తాము వేసిన అంచనా నిజం కావడంతో ప్రదీప్ గుప్తా బృందం కూడా ఫుల్ ఖుషీలో ఉంది. ఇక 14 నెలల క్రితం పార్టీ పెట్టి, మొదటి ఎన్నికల్లోనే ఇంతటి మెజారిటీ సాధించడం అనేది భారత రాజకీయ చరిత్రలోనే ఒక అద్భుతంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. విజయ్ ఒక పొలిటికల్ సూపర్ స్టార్: సినిమాల్లోనే కాదు, రాజకీయాల్లోనూ విజయ్ సూపర్ స్టార్ అని ఈ ఫలితాలు నిరూపించాయి. ప్రదీప్ గుప్తా అన్నట్లుగా యువత మార్పు కోరుకుంది, ఆ మార్పు విజయ్ రూపంలో వచ్చింది. ఇక ఎగ్జిట్ పోల్స్ అంచనాలను ఎగతాళి చేసిన వారికి ఇప్పుడు ఫలితాలే సమాధానం చెబుతున్నాయి. మొత్తం మీద తమిళనాట ఒక కొత్త శకం మొదలైందని, దళపతి విజయ్ తనదైన ముద్ర వేయబోతున్నారని స్పష్టమవుతోంది!

# అంతా కాషాయమయం...దేశం బీజేపీ వశం

**దేశంలో మూడున్నర దశాబ్దాల పాటు తిరుగు లేకుండా అధికారం చలాయించిన పార్టీ కాంగ్రెస్.**



దేశంలో మూడున్నర దశాబ్దాల పాటు తిరుగు లేకుండా అధికారం చలాయించిన పార్టీ కాంగ్రెస్. కేంద్రంలోనే కాదు అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారంలో ఉండేది. అప్పట్లో ఎక్కడ చూసినా ఖద్దరు పార్టీయే కనిపించేది. పంచాయతీ వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ దాకా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా కాంగ్రెస్ హవాయే సాగింది. కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు రాజ్యసభ సభ్యులు ఇలా కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే రాజ్యాధికారం దక్కేది. కాంగ్రెస్ ని మంచి చేసుకుంటేనే పదవులు లభించేవి. దేశంలో అంతలా అధికారం శ్వాసిస్తూ శాసించిన పార్టీ ఒక్క కాంగ్రెస్ మాత్రమే. ఇపుడు ఆ పార్టీ తరువాత మరో పార్టీగా బీజేపీ నిలిచి గెలుస్తోంది.

### ఆ కోరికతోనే :

బీజేపీ ఏర్పాటు ఆ కోరికతోనే అన్నది అందరికీ తెలిసిందే. 1953లో జన సంఘ్ ని డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్థాపించడం వెనక కాంగ్రెస్ ని పక్కకు నెట్టి తాము అధికారంలోకి రావాలన్న బలమైన ఆకాంక్ష ఉంది. అది కాస్తా 1977లో కొంత తీరింది. మధ్యేవాద పార్టీలతో కలసి మొదట్లో తన బలాన్ని పెంచుకున్న బీజేపీ తరువాత కాలంలో ఒంటరిగా ఢీ కొడుతూ వచ్చింది. ఈ క్రమంలో తనక్ అందుబాటులో ఉన్న పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్డీయే కూటమిని కూడా ఏర్పాటు చేసింది. జన సంఘ్ కాలం నుంచి హిందీ బెల్ట్ లో బీజేపీకి పూర్తిగా రాజకీయ హవా ఉంది. ఆ తరువాత తూర్పు పశ్చిమ తీరాలకు దానిని విస్తరించింది. ఈ రోజున ఈశాన్య భారతంతో పాటు తూర్పు భారతం అంతా బీజేపీ చేతిలోకి వచింది. అంగ వంగ కళింగ రాష్ట్రాలు అన్నీ కలమ నీడలోకి వచ్చేసినట్లే అని అంటున్నారు. ూశ్రీంశీ =ఘుఽ - దళపతి విజయ్ ప్రభంజనం: ఎంజీఆర్, జయలలిత వారసత్వాన్ని నిలబెడతాడా

### కాషాయం కారిడార్ :

బీహార్ నుంచి మొదలుపెడితే సిక్కిం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, అస్సాం, త్రిపుర మీదుగా ఈ రోజున పశ్చిమ బెంగాల్ వరకూ కాషాయం పార్టీ విస్తరణ చాలా వేగంగా దూకుడుగా సాగింది. గట్టిగా చెప్పాలీ అంటే కేవలం పదేళ్ళ కాలంలో ఇదంతా జరిగింది. దీంతో బీజేపీ పాలిత రాష్ట్రాలు అలాగే మిత్రులతో కూడిన రాష్ట్రాలతో దేశం నిండిపోయింది. అంతే కాదు తూర్పు భారతంలో చూస్తే ఒడిసా చత్తీస్ ఘడ్, ఆంధ్ర ప్రదేశ్, పాండిచ్చేరి ఇలా బీజేపీ ఎన్డీయే పాలిత రాష్ట్రాలే ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి.

### ఉత్తర భారతంలో సైతం :

మరో వైపు చూస్తే ఉత్తర భారతంలో యూపీ ఉత్తరాఖండ్, హర్యానా ఢిల్లీ వంటివి బీజేపీ ఏలుబడిలో ఉన్నాయి. అలాగే పశ్చిమ భారతంలో చూస్తే కనుక రాజస్థాన్, గుజరాత్ మహారాష్ట్ర, గోవా వంటివి బీజేపీ చేతిలోకి వచ్చేశాయి. దేశం నడిబొడ్డున ఉన్న మధ్య ప్రదేశ్ కూడా గత రెండు దశాబ్దాలుగా బీజేపీ పాలనలోనే ఉంది. ఇలా చూస్తే బీజేపీ దీ దేశంలో ఉన్న 28 రాష్ట్రాలు ఎనిమిది కేంద్ర పాలిత రాష్ట్రాల్లో అత్యధికం తన సొంతం చేసుకుంది.

### దక్షిణాదినే ఇంకా:

ఈ నేపథ్యంలో బీజేపీకి ఉన్న ఏకైక అసంతృప్తి ఏమిటి అంటే దక్షిణాదిన ఇంకా కమల వికాసం జరగలేదు. తమిళనాడులో టీవీకే రూపంలో విజయ్ అధికారం అందుకోబోతున్నారు. అలాగే కేరళలో కాంగ్రెస్ గెలిచింది. కర్ణాటక తెలంగాణాలో కాంగ్రెస్ ఉంది. 2028 ఎన్నికల్లో కర్ణాటక తెలంగాణాలను గెలుచుకోవాలని బీజేపీ సౌత్ మిషన్ తో ఉంది. ఇక కేరళ తమిళనాడులో బీజేపీ వికాసం అంటే ఇప్పట్లో కొంచెం కష్టమే అని చెప్పాల్సి ఉంటుంది.

# పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై భార్య క్లారిటీ!

**జనసేనాని పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే**



జనసేనాని పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే. ఆయనకు శస్త్రచికిత్స జరిగిందని తెలియడంతో అభిమానులు ఆందోళన చెందారు. అయితే, తాజాగా ఆయన భార్య అన్నా లెజినోవా పవన్ ఆరోగ్యంపై స్పష్టతనివ్వడంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. ఆయన క్షేమంగా ఉన్నారని, కోలుకోవడానికి మరికొంత సమయం పడుతుందని ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం...

అన్నా లెజ్‌నెవా ఏమన్నారంటే:

ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ వేదికగా జరిగిన ఓ సెషన్‌లో నెటిజన్లు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం గురించి ఆరా తీశారు. దీనిపై అన్నా లెజినోవా స్పందిస్తూ.. పవన్ ప్రస్తుతం నిలకడగా ఉన్నారని తెలిపారు. "ఆయన కోలుకోవడానికి కొంచెం సమయం, ప్రశాంతత అవసరం.. దయచేసి ఆయనకు ఆ సమయాన్ని ఇద్దాం" అంటూ చాలా సున్నితంగా సమాధానం ఇచ్చారు. దీంతో పవన్ ఆరోగ్యంపై వస్తున్న పుకార్లకు చెక్ పడినట్లయింది. చంద్రబాబుతో భేటీ.. ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం: నిన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పవన్ కళ్యాణ్ కలిసిన ఫోటోలు బయటకు వచ్చాయి. ఈ చిత్రాల్లో పవన్ చాలా ఆరోగ్యంగా, చిరునవ్వుతో కనిపించడం అభిమానులకు పెద్ద ఊరటనిచ్చింది. శస్త్రచికిత్స తర్వాత ఆయన ఎలా ఉన్నారో అని కంగారు పడ్డ వారందరికీ ఈ ఫోటోలు ఒక గట్టి సమాధానంలా మారాయి. రాజకీయ పనుల నిమిత్తం ఆయన కలిసినా, అందరి దృష్టి మాత్రం పవన్ ఫిట్‌నెస్‌పైనే ఉందనడంలో సందేహం లేదు. రాజకీయాలు, సినిమాలకు తాత్కాలిక విరామం:ఎంజీఆర్, వైద్యుల సూచనల మేరకు పవన్ కళ్యాణ్ ప్రస్తుతం పూర్తి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన మళ్లీ ప్రజల్లోకి ఎప్పుడు వస్తారా అని అటు రాజకీయ వర్గాలు, ఇటు సినీ పరిశ్రమ ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ప్రస్తుతం ఇక షూటింగ్‌లకు కూడా ఆయన విరామం ప్రకటించారు. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడిన తర్వాతే ఆయన తన రాజకీయ బాధ్యతలను, పెండింగ్‌లో ఉన్న సినిమా ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. సురేందర్ రెడ్డి సినిమాపై అంచనాలు: తండ్రీకొడుకులపై ఎందుకింత వ్యతిరేకత పవన్ కళ్యాణ్ తన తదుపరి చిత్రాన్ని స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో చేయబోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. పవన్ కోలుకున్న వెంటనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మాస్ అండ్ స్టైలిష్ ఎంటర్టైనర్‌గా రాబోతున్న ఈ సినిమా కోసం పవర్ స్టార్ ఫ్యాన్స్ కళ్లల్లో ఒత్తులు వేసుకుని మరీ ఎదురుచూస్తున్నారు. పవర్‌స్టార్ గ్రాండ్ కమ్‌బ్యాక్ పక్కా: ఆరోగ్యం విషయంలో వస్తున్న ఊహాగానాలకు అన్నా లెజ్‌నెవా ఇచ్చిన క్లారిటీతో ఒక స్పష్టత వచ్చేసింది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం తన ఆరోగ్యంపైనే పూర్తి ఫోకస్ పెట్టారు. శస్త్రచికిత్స నుంచి పూర్తిగా కోలుకున్నాక, ఆయన మళ్లీ అదే పవర్ ఫుల్ ఎనర్జీతో రాజకీయ పోరాటాల్లోకి, సినిమా సెట్స్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. అప్పటివరకు మన పవర్ స్టార్‌కు కొంచెం ప్రశాంతతనిస్తూ, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుందాం..

## పీఎంజే దోపిడీ వెనుక ఉన్న సూత్రదారులు వీరే..!

# అంచనాకు వచ్చిన పోలీసులు

**ప్రశాంతతకు మారుపేరైన ఆ నగరం ఉలిక్కిపడింది. నిత్యం రద్దీగా ఉండే ఆ వీధి, పసిడి కాంతుల మధ్య వెలిగిపోయే ఒక వాణిజ్య సముదాయం అల్లకల్లోలంగా మారింది.**



ప్రశాంతతకు మారుపేరైన ఆ నగరం ఉలిక్కిపడింది. నిత్యం రద్దీగా ఉండే ఆ వీధి, పసిడి కాంతుల మధ్య వెలిగిపోయే ఒక వాణిజ్య సముదాయం అల్లకల్లోలంగా మారింది. ఆయుధాలతో వచ్చిన దుండగులు క్షణాల్లో చేసిన అలజడి కేవలం ఆస్తి నష్టాన్ని మాత్రమే కాదు.. పౌరుల భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తారు. పట్టపగలే కాల్పుల శబ్దాలతో దద్దరిల్లిన ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొనగా, అప్పటి వరకు సాధారణంగా సాగిపోతున్న జనజీవనం స్తంభించింది. ఇప్పుడు ఆ ముఠా ఎక్కడుంది? ఎటు వెళ్లింది అన్న ఉత్కంఠ నెలకొన్న తరుణంలో, పోలీసులు ఒక కీలకమైన ప్రకటనతో ముందుకు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడికి షాకిచ్చిన పోలీసులు కరీంనగర్‌లో కలకలం రేపిన పీఎంజే చోరీ తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ నగరంలోని రద్దీ ప్రాంతంలో పీఎంజే జువెలరీ షాపులో జరిగిన కాల్పులు, చోరీ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. నిందితులు పక్కా ప్లాన్‌తో వచ్చి, సిబ్బందిని బెదిరించి బంగారం అపహరించడమే కాకుండా కాల్పులకు తెగబడడం పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఈ ఘటనపై స్పందించిన పోలీస్ శాఖ, నిందితుల వేటను ముమ్మరం చేసింది. ఘటనా స్థలంలో సేకరించిన ప్రాథమిక ఆధారాలు, సాక్ష్యాల ప్రకారం.., ఇది ఒక ప్రణాళికాబద్ధమైన నేరమని అధికారులు నిర్ధారించారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఈ కేసు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బయటపడ్డ ముఖచిత్రాలు నేరం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, జువెల్లరీ, పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. ఐదుగురు నిందితులకు సంబంధించిన స్పష్టమైన చిత్రాలు సేకరించారు. ఈ ఫుటేజీ ఆధారంగా నిందితుల ముఖచిత్రాలను పోలీసులు విడుదల చేశారు. ప్రజలు ఈ ముఖాలను గుర్తించి, పోలీసులకు సహకరించాలని కోరుతున్నారు. ఈ నిందితులు ఎక్కడైనా తలదాచుకొని ఉండవచ్చని, వారిని పట్టుకోవడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ముఖచిత్రాల విడుదల చేసి వారు తప్పించుకునే మార్గాలను మూసివేయాలని అధికారులు భావిస్తున్నారు రంగంలోకి అంతర్రాష్ట్ర ముఠా దర్యాప్తులో తేలిన మరో దిగ్భ్రాంతికరమైన విషయం ఏంటంటే, ఈ చోరీకి పాల్పడింది ఒక అంతర్రాష్ట్ర ముఠా అని గుర్తించారు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చి, రెక్కీ నిర్వహించి నేరానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ప్రమాదకరమైన ముఠాను పట్టుకోవడానికి 12 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఒక్కో బృందం ఒక్కో కోణంలో గాలింపు చేపడుతోంది. సరిహద్దు ప్రాంతాలతో పాటు, నిందితులు వెళ్లేందుకు అవకాశం ఉన్న అన్ని రహదారులను జల్లెడ పడుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారి సెల్ ఫోన్ సిగ్నల్స్, ప్రయాణ మార్గాలను విశ్లేషిస్తున్నారు. - 20 ఏళ్ల జైలు.. వీడి పాపానికి అంతకుమించిన శిక్ష పడాల్సింది ఆచూకీ తెలిపితే లక్ష ఈ కేసులో పురోగతి సాధించేందుకు పోలీసులు ప్రజలకు భారీ ఆఫర్ ప్రకటించారు. నిందితుల ఆచూకీ తెలిపిన వారికి లేదంటే ఎక్కడ ఉన్నారో సమాచారం అందించిన వారికి రూ. 1,00,000 (లక్ష) నగదు అందజేస్తామని ప్రకటించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. నిందితుల కదలికలపై అనుమానం ఉన్నవారు స్పందించాలని, తద్వారా ఈ అంతర్రాష్ట్ర నేరగాళ్లను కటకటాల్లోకి నెట్టే అవకాశం ఉంటుందని పోలీసులు పిలుపునిచ్చారు. సంప్రదించాల్సిన నంబర్లు నిందితుల గురించి సమాచారం తెలిసిన వారు నేరుగా పోలీసు అధికారులకు ఫోన్ చేయవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా 8712670762, 8712670711, 8712670713 నంబర్లను కేటాయించారు. ఈ నంబర్లు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని, ఏ చిన్న సమాచారం అయినా కేసు దర్యాప్తునకు సహాయపడుతుందని పోలీసులు తెలిపారు. నేరస్తులను పట్టుకోవడంలో పౌర సమాజం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలీసులకు తోడ్పాటు అందించాలని కోరుతున్నారు. ఈ సాహసోపేత చర్య ద్వారా నేరగాళ్లను పట్టుకొని, నగరంలో మళ్లీ మునుపటి ప్రశాంతతను నెలకొల్పడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోంది.

శుభోదయ
తెలుగు దినపత్రిక
మంగళవారం - 05 -మే - 2026

# ఏఐ మిమ్మల్ని ఏం చేయలేదు! కోర్టు తీర్పులు




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆగమనంతో ప్రపంచవ్యాప్తంగా ఉపాధి రంగంలో అనిశ్చితి నెలకొంది. సాంకేతికతను సాకుగా చూపి కంపెనీలు ఉద్యోగులను తొలగించడం సర్వసాధారణమైపోయింది. అయితే, ఈ ధోరణికి చైనా న్యాయస్థానాలు గట్టి అడ్డుకట్ట వేశాయి. ఏఐ నేతృత్వంలోని ఉద్యోగ తొలగింపులు ఇకపై కష్టతరమని, ఆటోమేషన్ సాకుతో కార్మిక హక్కులను కాలరాయలేమని స్పష్టం చేస్తూ వెలువరించిన వరుస తీర్పులు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి.

### నిర్వహణ కార్మిక బాధ్యత

డిసెంబర్ 2025 నుంచి ఏప్రిల్ 2026 మధ్య కాలంలో హాంగ్‌జౌ, బీజింగ్ కోర్టులు ఇచ్చిన తీర్పులు ఏఐని కేవలం ఒక సాంకేతిక మార్పుగా మాత్రమే కాకుండా, కార్మిక చట్టాల పరిధిలోకి వచ్చే ఒక కీలక వ్యాపార అంశంగా పరిగణించాయి. చాలా సంస్థలు ఏఐని స్వీకరించడాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో భారీ మార్పుగా పేర్కొంటూ ఉద్యోగులను తొలగిస్తుంటాయి. కానీ, ఈ న్యాయస్థానాలు ఆ వాదనను తోసిపుచ్చాయి. ఆటోమేషన్ అనేది కంపెనీ తీసుకునే ఒక స్వచ్ఛంద, ప్రణాళికాబద్ధమైన నిర్ణయం తప్ప, అనివార్య పరిస్థితి కాదని కోర్టులు తేల్చిచెప్పాయి. దానివల్ల కలిగే నష్టభారాన్ని మొత్తం ఉద్యోగులపైనే వేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశాయి.

### హాంగ్‌జౌ, బీజింగ్ తీర్పుల సారాంశం

హాంగ్‌జౌ.. టెక్నాలజీ మెరుగుపడిందనే నెపంతో హ్యూమన్-ఏఐ ఇంటర్ఫేస్‌పై పనిచేసే ఒక ఉద్యోగికి 40% వేతన కోతతో తక్కువ హోదా కలిగిన పదవిని ఆఫర్ చేశారు. అతను నిరాకరించడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. దీన్ని సవాలు చేసిన సదరు ఉద్యోగికి అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చింది. పాక్షికంగా ఆటోమేషన్ జరిగినంత మాత్రాన ఒక ఉద్యోగి పాత్ర పూర్తిగా అప్రస్తుతం కాదని కోర్టు స్పష్టం చేసింది. బీజింగ్ 'లియు' కేసు: మ్యాప్ డేటా సేకరణలో ఆటోమేషన్ రావడంతో లేఆఫ్‌కు గురైన వ్యక్తికి కోర్టు ఉపశమనం కల్పించింది. కార్మిక రక్షణ చట్టాలను దాటవేసేందుకు ఆటోమేషన్‌ను ఆయుధంగా వాడుకోవద్దని కంపెనీలను హెచ్చరించింది. ఈ తీర్పుల ప్రకారం, ఒక ఉద్యోగిని బాధ్యతల నుంచి తొలగించాలంటే ఆ పాత్ర పూర్తిగా అసాధ్యమని కంపెనీలు నిరూపించాలి. కేవలం 'పని మరింత సమర్థవంతంగా జరుగుతుంది' అనే కారణంతో ఉద్యోగులను తొలగించడం ఇక చెల్లదు. కంపెనీలు తప్పనిసరిగా ఉద్యోగులకు రీస్కిల్లింగ్ ఇవ్వడం, ఉద్యోగితో చర్చలు జరపడం వంటి బాధ్యతలను నెరవేర్చాలి.

### మన చట్టాలు ఏమి చెబుతున్నాయి?

ప్రస్తుతం భారతదేశంలో ఏఐపై నిర్దిష్ట కార్మిక చట్టాలు లేనప్పటికీ ఉన్నత న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు పంపాయి. 2026లో మద్రాస్ హైకోర్టు ఏఐ ఆధారిత తొలగింపును పక్కన పెట్టింది. అంతకుముందు ఢిల్లీ హైకోర్టు కూడా ఆటోమేటెడ్ సిస్టమ్స్‌పై అతిగా ఆధారపడవద్దని సంస్థలను హెచ్చరించింది. పారిశ్రామిక వివాదాల చట్టం (ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్) ప్రకారం ఆటోమేషన్ వల్ల జరిగే ఉద్యోగ నష్టాన్ని తొలగింపుగా పరిగణిస్తారు. దీనికి నోటీసులు, పరిహారం తప్పనిసరి. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్, 2023 ఉద్యోగుల డేటా వినియోగంపై ఆంక్షలు విధించింది. అలాగే, చర్చల దశలో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎథిక్స్ అండ్ అకౌంటబిలిటీ) బిల్లు, 2025 మానవ పర్యవేక్షణ, అప్‌స్కిల్లింగ్‌ను తప్పనిసరి చేయనుంది. సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ న్యాయస్థానాలు న్యాయం, మానవీయ విలువలు, యజమాని బాధ్యతలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఏఐ ఆఫీస్ వర్క్‌ను పునర్నిర్మించవచ్చు. కానీ ఆ మార్పులో ఉద్యోగుల హక్కులను కాలరాసే హక్కు కంపెనీలకు లేదు. చైనా తీర్పులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న న్యాయవ్యవస్థలకు ఒక దిక్సూచిలా పనిచేస్తున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# రాత్రి పూట కాఫీ తాగితే నిద్రకే కాదు.. ఈ విషయాల్లోనూ సమస్యలే వస్తాయి..



చాలా మంది కాఫీని ఇష్టంగా తాగుతూ ఉంటారు. పగటి పూట మాత్రమే కాకుండా రాత్రి కూడా కాఫీని తాగుతూ ఉంటారు. ఇలా రాత్రి సమయంలో కాఫీ తాగడం వల్ల నిద్ర భంగం అవుతుందన్న సంగతి అందరికీ చాలాకాలంగా తెలిసిందే. అయితే తాజా పరిశోధన ప్రకారం, ఇది కేవలం నిద్రపై ప్రభావం చూపడమే కాకుండా ప్రవర్తనపై కూడా ప్రభావం చూపిస్తుందని వెల్లడైంది. ముఖ్యంగా మహిళల్లో ఆత్రుత (ఱఎజూబశ్రీంఱజఞఎ), ప్రమాదకర నిర్ణయాల వైపు మొగ్గు చూపే అవకాశముందని అధ్యయనం చెబుతోంది. కాఫీలో ఉండే కెఫీన్ శక్తివంతమైన ఉద్దీపక పదార్థం. ఇది మెదడులో నిద్రను ప్రోత్సహించే అడెనోసిన్ అనే రసాయనాన్ని నిరోధించి మేల్కొలుపును పెంచుతుంది. అందుకే రాత్రివేళ కాఫీ తాగితే నిద్రపోవడం కష్టమవుతుంది.

### ఆలోచించకుండా స్పందించే అవకాశం..

కానీ తాజా పరిశోధనలు ఈ ప్రభావం నిద్రకే పరిమితం కాదని సూచిస్తున్నాయి. ఈ అధ్యయనం ప్రకారం, రాత్రి సమయంలో కెఫీన్ తీసుకున్నప్పుడు ప్రవర్తన నియంత్రణ తగ్గే అవకాశం ఉంటుందని తేలింది. పరిశోధకులు ఫ్రూట్ ఫ్లైస్‌పై చేసిన పరీక్షల్లో, రాత్రివేళ కెఫీన్ తీసుకున్న వాటిలో ఆలోచించకుండా స్పందించే స్వభావం ఎక్కువగా కనిపించినట్లు గుర్తించారు. అవి ప్రతికూల పరిస్థితుల్లో కూడా తమ చర్యలను నియంత్రించలేకపోయినట్లు గమనించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇదే ప్రభావం పగటిపూట కెఫీన్ తీసుకున్నప్పుడు కనిపించలేదు. అంటే కాఫీ తాగే సమయం చాలా కీలకమని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. మహిళల్లో ఈ ప్రభావం మరింతగా ఉంటుందని పరిశోధన సూచిస్తోంది.




### మహిళల్లో వేరుగా..

హార్మోన్లు, మెటబాలిజం, మెదడు రసాయనాల వ్యత్యాసాల కారణంగా కెఫీన్ ప్రభావం మహిళల్లో వేరుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే కారణంగా మహిళల్లో ఆత్రుత, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు ఎక్కువగా కనిపించే అవకాశం ఉంటుంది. కెఫీన్ మెదడులో డోపమైన్, నోరెపినెఫ్రిన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్లను ఉత్తేజితం చేస్తుంది. ఇది దృష్టి కేంద్రీకరణకు సహాయపడినా, అధిక స్థాయిలో ఉంటే మెదడును అతిగా ఉత్తేజితం చేస్తుంది. ముఖ్యంగా రాత్రి సమయంలో శరీరం విశ్రాంతికి సిద్ధమవుతున్నప్పుడు ఇది సహజ రిథమ్‌ను దెబ్బతీస్తుంది. నిద్రలేమి వల్ల నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, భావోద్వేగ నియంత్రణ తగ్గిపోతాయి. ఈ పరిస్థితిలో కెఫీన్ కూడా తోడైతే, ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకునే ప్రమాదం పెరుగుతుంది. ఇది ఆర్థిక నిర్ణయాలు, డ్రైవింగ్, ఇతర ప్రవర్తనలపై కూడా ప్రభావం చూపిస్తుంది.

### దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం..

అయితే ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో, రాత్రివేళ పని చేయడానికి చాలా మంది కాఫీపై ఆధారపడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, నైట్ షిఫ్ట్ వర్కర్లు ఎక్కువగా కెఫీన్ తీసుకుంటున్నారు. ఇది తాత్కాలికంగా మెళకువను ఇచ్చినా, దీర్ఘకాలంలో నిద్ర, ప్రవర్తనపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. కాఫీ తాగడంలో పరిమితి మాత్రమే కాకుండా సమయం కూడా ముఖ్యమని ఈ అధ్యయనం చెబుతోంది. రాత్రివేళ కాఫీ తాగడం తగ్గించి, పగటిపూట మాత్రమే తీసుకోవడం ద్వారా నిద్ర నాణ్యతతోపాటు మెదడు పనితీరు, నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు

# డిగ్రీ ఉంటే సరిపోదు.. స్కిల్ ఉంటేనే జాబ్



ముంబై: నేటి తరం విద్యార్థుల వేతన అంచనాలకు, మార్కెట్లోని వాస్తవ పరిస్థితులకు మధ్య భారీ వ్యత్యాసం నెలకొంది. పట్టభద్రులవుతున్న విద్యార్థుల్లో దాదాపు 73 శాతం మంది రూ.5 లక్షలకు మించి వార్షిక వేతనాన్ని (ఎల్‌పీఐ) ఆశిస్తుండగా.. కేవలం 40 శాతం మంది మాత్రమే ఆ లక్ష్యాన్ని సాధిస్తున్నారని 'అన్‌స్టాప్ టాలెంట్ రిపోర్ట్ 2026' వెల్లడించింది. దేశవ్యాప్తంగా 37 వేలకు పైగా విద్యార్థులు, 500 మందికి పైగా హెచ్‌ఆర్ ప్రతినిధుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. డిగ్రీ 'ప్రీమియం' కనుమరుగు: ఒకప్పుడు పెద్ద కోర్సులు చదివిన వారికి మాత్రమే దక్కే 'అదనపు వేతన ప్రాధాన్యం' క్రమంగా తగ్గుతోంది. ఎంబీఏ పూర్తి చేసిన వారిలో 30 శాతం మంది రూ. 10 లక్షల కంటే తక్కువ వార్షిక వేతనం పొందుతుండగా, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో 39 శాతం మంది రూ. 7 లక్షల లోపు వేతనాలకే పరిమితమవుతున్నారు. దీనిని బట్టి వివిధ కోర్సుల మధ్య ఉన్న 'వేతన అంతరం' తగ్గుముఖం పడుతోందని స్పష్టమవుతోంది.

విద్యార్థుల ఆలోచనా ధోరణిలో మార్పు: పెరుగుతున్న పోటీ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు సైతం వాస్తవిక దృక్పథంతో ఆలోచిస్తున్నారు. మెరుగైన అభ్యాస అవకాశాలు, కెరీర్ వృద్ధి ఉంటే 90 శాతం మందికి పైగా విద్యార్థులు తక్కువ జీతానికైనా పనిచేసేందుకు మొగ్గు చూపుతున్నారు. అలాగే 82 శాతం మంది విద్యార్థులు తక్షణ ఆర్థిక స్థిరత్వం కోసం అదనపు ప్రయోజనాల (పెర్క్స్) కంటే చేతికి వచ్చే జీతానికే (ఇన్--హ్యాండ్ శాలరీ) ప్రాధాన్యత ఇస్తున్నారు.

నైపుణ్యమే అసలైన 'గేట్‌కీపర్': ప్రస్తుత పోటీ ప్రపంచంలో నియామక ప్రమాణాలు పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు కేవలం డిగ్రీ సర్టిఫికేట్లు చూసి ఉద్యోగాలిచ్చిన కంపెనీలు, ఇప్పుడు అభ్యర్థుల్లోని నైపుణ్యాలు (స్కిల్స్), కృత్రిమ మేధ (ఏఐ) సామర్థ్యాన్నే ప్రాతిపదికగా తీసుకుంటున్నాయి. సుమారు 64 శాతం మంది హెచ్‌ఆర్ ప్రతినిధులు ఏఐ/ఎంఎల్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతికతలపై పట్టున్న వారినే 'ప్రీమియం టాలెంట్'గా గుర్తిస్తున్నారు. భవిష్యత్తులో ప్రాబ్లమ్ సాల్వింగ్ (49%), ఏఐ పరిజ్ఞానం (39%), ఎమోషనల్ ఇంటెలిజెన్స్ (30%) వంటి సామర్థ్యాలు ఉన్నవారికే అత్యధిక డిమాండ్ ఉంటుందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

ఎంపిక ప్రమాణాలు మారాయి: భారత ఉద్యోగ విపణిలో అవకాశాలు తగ్గలేదు, కానీ ఒక నిర్మాణాత్మక మార్పు జరుగుతోంది. నైపుణ్యం, ఏఐ పరిజ్ఞానం ఉన్నవారికి మాత్రమే అవకాశాలు దక్కుతున్నాయి. బలమైన పునాదులతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలు, ఏఐ ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులే ఈ పోటీలో నిలబడతారు" అని అన్‌స్టాప్ వ్యవస్థాపకుడు, సీఈఓ అంకిత్ అగర్వాల్ విశ్లేషించారు.

# మరికొద్ది గంటల్లో ఫోన్లకు అలర్ట్!




ఈరోజు కొన్ని ప్రాంతాల్లో మీ మొబైల్ ఫోన్ ఒక్కసారిగా రింగ్ అయి, స్క్రీన్‌పై వింతైన మెసేజ్ కనిపించే అవకాశం ఉంది. భయాందోళన చెందకండి. ఇది ప్రకృతి వైపరీత్యాలు లేదా అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు మనల్ని అప్రమత్తం చేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన అత్యాధునిక 'సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్' అయి ఉండవచ్చు. అది ఈ వ్యవస్థలో భాగంగా వస్తున్న టెస్టింగ్ సందేశం మాత్రమే.

అసలేం ఏం జరుగుతోంది?

నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ (ఎన్‌డీఎంఏ), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్) సహకారంతో దేశవ్యాప్తంగా విపత్తు హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. దీన్ని 'సాచెట్' (ూూజఠజు) అని పిలుస్తారు. ఈ వ్యవస్థ పనితీరును, మొబైల్ నెట్‌వర్క్‌ల సామర్థ్యాన్ని పరీక్షించడానికి ప్రభుత్వం ప్రస్తుతం దేశవ్యాప్తంగా పరీక్షలను నిర్వహిస్తోంది. అందుకే, మీరు అందుకున్న ఆ ఫ్లాష్ ఎస్ఎంఎస్ ఒక డ్రిల్ మాత్రమే.

సందేశం వస్తే ఏం చేయాలి?

మీరు ఆ సందేశాన్ని చూసినప్పుడు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దానికి మీరు బదులివ్వాల్సిన లేదా ఎలాంటి చర్యలు తీసుకోవాల్సిన పని లేదు. ఇవి కేవలం టెస్టింగ్ మేసేజ్‌లు మాత్రమే. ఒకవేళ మీరు ఈ అలర్ట్‌లను నియంత్రించాలనుకుంటే మీ ఫోన్ సెట్టింగ్స్‌లోని 'ఘుటవ్ఎ ఢ జుఎవతీస్త్రవఅఓఎ' లేదా 'ఔఱతీవశ్రీవంం జుఎవతీస్త్రవఅఓఎ' విభాగంలోకి వెళ్లి మార్చుకునే అవకాశం ఉంటుంది.

ఈ వ్యవస్థ ప్రత్యేకతలేంటి?

సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ వ్యవస్థ అనేది సీడాట్ అభివృద్ధి చేసిన స్వదేశీ సాంకేతికత. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయూ) సిఫార్సు చేసిన కామన్ అలర్టింగ్ ప్రోటోకాల్ (సీఏపీ) ఆధారంగా ఇది పనిచేస్తుంది. భూకంపాలు, సునామీలు, వరదలు, మెరుపులు వంటి ప్రకృతి వైపరీత్యాలే కాకుండా గ్యాస్ లీకేజీలు లేదా రసాయన ప్రమాదాల వంటి మానవ నిర్మిత అత్యవసర పరిస్థితుల్లోనూ ఇది పనిచేస్తుంది. విపత్తు సంభవించే అవకాశం ఉన్న నిర్దిష్ట ప్రాంతంలోని వినియోగదారులకు మాత్రమే ఈ సందేశాలు పంపిస్తారు. తద్వారా అనవసర గందరగోళం తగ్గుతుంది.

భవిష్యత్తు ప్రణాళిక

ప్రస్తుతం జరుగుతున్నవి ప్రాథమిక పరీక్షలు మాత్రమే. ఈ పరీక్షల తర్వాత భవిష్యత్తులో ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. అప్పుడు ఇది టెస్ట్ ఛానెల్ సెట్టింగులతో సంబంధం లేకుండా అన్ని రకాల మొబైల్ ఫోన్లలోనూ, అన్ని భారతీయ భాషల్లోనూ హెచ్చరికలను పంపగలదు. అంటే, ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు దేశంలోని ప్రతి పౌరుడికి ముందస్తు సమాచారం చేరవేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. కాబట్టి, తదుపరిసారి మీ ఫోన్ సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్‌తో మోగితే అది మీ భద్రత కోసం ప్రభుత్వం చేస్తున్న ఏర్పాటు అని గుర్తుంచుకోండి. అప్రమత్తంగా ఉండండి.

# సరైన ప్రశ్నలు అడగండి.. రాత్రికి రాత్రే యాప్ రెడీ



సాఫ్ట్‌వేర్ అభివృద్ధి అంటేనే ఒకప్పుడు కంప్యూటర్ సైన్స్ ఇంజినీర్లు, వేల గంటల శ్రమ, సంక్లిష్టమైన కోడింగ్‌తో కూడిన సుదీర్ఘ ప్రక్రియ. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. సరైన ప్రశ్న అడగడం తెలిస్తే చాలు సాంకేతిక పరిజ్ఞానం లేకపోయినా అద్భుతాలు సృష్టించవచ్చని తాజాగా జరిగిన ఒక ఉదంతం నిరూపించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాఫ్ట్‌వేర్ తయారీ రంగాన్ని ఎలా మారుస్తుందో చెప్పే ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది.

### రాత్రికి రాత్రే ఫంక్షనల్ యాప్

ప్రముఖ వ్యవస్థాపకుడు సందీప్ మాల్ ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా పంచుకున్న ఒక పోస్ట్ టెక్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అందులోని వివరాల ప్రకారం.. తన కుమారుడు అసలు ప్రోగ్రామింగ్ నేపథ్యమే లేని మార్కెటింగ్ గ్రాడ్యుయేట్ 'క్లాడ్' అనే ఏఐ సాధనాన్ని ఉపయోగించి కేవలం ఒక్క రాత్రిలో పూర్తి స్థాయి వెండర్ మేనేజ్‌మెంట్ యాప్‌ను రూపొందించాడని ఆయన వెల్లడించారు. ఈ యాప్‌లో కెపాసిటీ ట్రాకింగ్, క్వాలిటీ మానిటరింగ్, వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ వంటి కీలక ఫీచర్లు ఉన్నాయని, ఒక ప్రొఫెషనల్ యాప్‌కు ఉండాల్సిన అన్ని అర్హతలు ఇందులో ఉన్నాయని పేర్కొన్నారు. సాంప్రదాయకంగా సాఫ్ట్‌వేర్ తయారీలో ప్రోగ్రామింగ్ భాషల వాక్యనిర్మాణం (సింట్యాక్స్) తెలుసుకోవడం అత్యంత కీలకం. అయితే, ఈ ఘటన తర్వాత జరుగుతున్న చర్చలో నెటిజన్లు ఆసక్తికరమైన విషయాలను ప్రస్తావిస్తున్నారు. ఏఐ యుగంలో కోడింగ్ నేర్చుకోవడం కంటే, సమస్యను ఎలా ఫ్రేమ్ చేయాలి? ఏ ప్రశ్న అడిగితే సరైన పరిష్కారం వస్తుంది? అనే జడ్జిమెంట్ (నిర్ణయాత్మక సామర్థ్యం)కు ప్రాధాన్యత పెరిగిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఒకప్పుడు ఒక సాఫ్ట్‌వేర్ ప్రాజెక్ట్ మొదలుపెట్టాలంటే టీమ్, భారీ పెట్టుబడి అవసరమయ్యేవి. ఇప్పుడు ఆ ప్రవేశ అడ్డంకులు కనుమరుగవుతున్నాయి.


### సవాళ్లు లేకపోలేదు

ఈ పరిణామాన్ని అందరూ ఆహ్వానిస్తున్నప్పటికీ వాస్తవిక దృక్పథాన్ని కోల్పోవద్దని కొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక ప్రోటోటైప్‌ను తయారు చేయడం వేరు. దాన్ని యాప్ స్టోర్‌లోకి తీసుకురావడం, భద్రతా ప్రమాణాలను పాటించడం, దీర్ఘకాలంలో నిర్వహించడం వంటివి చాలా క్లిష్టమని గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా, ఏఐ సృష్టించిన కోడ్‌లో వచ్చే బగ్‌లను గుర్తించి డీబగ్ చేయడం ఇప్పటికీ ఒక సవాలుతో కూడిన నైపుణ్యమేనని అభిప్రాయపడుతున్నారు.

### భవిష్యత్తు దిశగా..

సాంకేతిక నైపుణ్యం కంటే ఆలోచన, దాన్ని అమలు చేసే స్పష్టతకు విలువ పెరుగుతోంది. సాఫ్ట్‌వేర్ తయారీ అనేది ఇప్పుడు కేవలం ఇంజినీర్లకే పరిమితం కాదు, సృజనాత్మకత ఉన్న ఎవరైనా సరే ఏఐతో తమ సొంత పరిష్కారాలను నిర్మించుకునే యుగం మొదలైంది.

# రూ.10 వేల లోపు ఫోన్లలో నెం.1గా ఊహించని బ్రాండ్



బడ్జెట్ ధరలో స్మార్ట్‌ఫోన్లు, గాడ్జెట్లను అందిస్తున్న ప్రముఖ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ 'ఐటెల్' భారత స్మార్ట్ ఫోన్ మార్కెట్లో మన్నిక, విశ్వసనీయతలో అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ మీడియా రీసెర్చ్ (సీఎంఆర్) తాజాగా విడుదల చేసిన 'భారతదేశ డివైజ్ మార్కెట్లో మన్నిక, విశ్వసనీయత, అందుబాటు ధరల ప్రాధాన్యత' అనే నివేదికలో ఐటెల్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. దేశవ్యాప్తంగా 13 నగరాల్లో 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల 2,086 మంది వినియోగదారుల అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు.

### డ్యూరబులిటీ ఇండెక్సులో అగ్రస్థానం

రూ.10,000 లోపు ధర కలిగిన మొబైల్ విభాగంలో 0.86 మన్నిక(డ్యూరబులిటీ) సూచికతో ఐటెల్ మొదటి స్థానంలో నిలిచింది. దీని తర్వాత శాంసంగ్ (0.79), వివో (0.72) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ముఖ్యంగా ఫీచర్ ఫోన్ విభాగంలో 91% మంది వినియోగదారులు ఐటెల్ మన్నికైన బ్రాండ్ అని వెల్లడించారు. స్మార్ట్‌ఫోన్ విభాగంలోనూ 85% స్కోరుతో ఐటెల్ రెండో స్థానంలో నిలిచింది.


### నివేదికలో మరిన్ని అంశాలు

దాదాపు 81% మంది వినియోగదారులు ఐటెల్‌ను బలమైన, మన్నికకు మారుపేరుగా భావిస్తున్నారు. 79% మంది దీని డిజైన్ సౌకర్యవంతంగా ఉందని ప్రశంసించారు. 74% మంది ఈ బ్రాండ్‌ను అత్యంత నమ్మదగినదిగా గుర్తించారు. 85% మంది తాము చెల్లించే ధరకు తగిన గొప్ప విలువ (వాల్యూ ఆఫ్ మనీ) లభిస్తుందని నమ్ముతున్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో 51% మంది భవిష్యత్తులో ఐటెల్ ఫీచర్ ఫోన్‌ను, 30% మంది ఐటెల్ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు.

# సమంత కెరీర్ గ్రాఫ్..గ్యాప్!

ఏ మాయ చేసావే అంటూ అడుగుపెట్టిన సమంత అనతి కాలంలోనే అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. కెరీర్ ఆరంభంలో అమ్మడి ప్రయాణం ఒక ప్రభంజనంలా సాగింది. మహేష్ , పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి గోల్డెన్ లెగ్ గా పేరు తెచ్చుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ వరుస విజయాలు సాధిస్తూ సౌత్ ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికలలో ఒకరిగా సత్తా చాటారు. ఆ సమయంలో ఆమె కెరీర్ గ్రాఫ్ నిరంతరం ఎదుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు సమంత వృత్తిపరమైన వేగాన్ని ప్రభావితం చేసాయి అన్నది కాదనలేని నిజం. వివాహం తర్వాత కూడా ఆమె-రంగస్థలం-, మజిలీ, ఓ బేబీ వంటి చిత్రాలతో నటనలోని వైవిధ్యాన్ని నిరూపించు కున్నారు. కానీ వైవాహిక జీవితంలో విడిపోవడం , ఆ తర్వాతి కాలంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు ఆమెను సినిమాలకు కొంతకాలం దూరం చేశాయి. మయోసైటిస్ వ్యాధి వల్ల శారీరకంగా, మానసిక సిద్ధంగా బలపడటానికి ఆమె కావాలనే సినిమాలకు సుదీర్ఘ విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత సమంత కేవలం వెండితెరకే పరిమితం కాకుండా డిజిటల్ మాధ్యమంపై దృష్టి సారించారు. ది ఫ్యామిలీ మ్యాన్ 2 సిరీస్‌తో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న అమ్మడు ఆటుపై తన కెరీర్ పంథాను మార్చుకున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథా బలమున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఎంచుకోవడం మొదలుపెట్టారు. యశోద, శాకుంతలం వంటి ప్రయత్నాలు ఆ కోవలోకి చెందినవే అయినా అవి ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయాయి. గత మూడేళ్ల కాలంలో సమంత కెరీర్ గ్రాఫ్‌లో స్పష్టమైన గ్యాప్ కనిపిస్తోంది. ఆమె తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ ప్రారంభించి 'మా ఇంటి బంగారం' వంటి సినిమా ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. ప్రస్తుతం సమంత ఎంపిక చేసిన ప్రాజెక్టులకే మొగ్గు చూపుతున్నారు. సమంత తన వ్యక్తిగత జీవితానికి , వృత్తికి మధ్య సమతుల్యత సాధించే క్రమంలోనే ఈ స్థాయిలో గ్యాప్ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. రాజ్ నిడిమోరుతో వివాహం తర్వాత ఆమె వ్యక్తిగత జీవితం మళ్లీ స్థిరపడినట్లు కనిపిస్తున్నా? సినీ కెరీర్ విషయంలో మాత్రం ఆమె ఇంకా పాత వైభవం కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేసే స్థాయి నుండి ఇప్పుడు ఒక్క సినిమా విడుదల కోసం అభిమానులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సమంత సెకండ్ ఇన్నింగ్స్‌లో క్వాంటిటీ కంటే క్వాలిటీ కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె నిర్ణయాలు చెబుతున్నాయి. సామా ఆరంభంలో కమర్షియల్ స్టార్‌గా వెలిగిపోయారు. కానీ నేడు ఒక పరిణతి చెందిన నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ గ్యాప్ తర్వాత ఆమె చేసే సినిమాలు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడతాయా ? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఆమె తీసుకోబోయే నిర్ణయాలే భవిష్యత్తులో ఆమె స్థానాన్ని డిసైడ్ చేస్తాయన్నది కాదనలేని నిజం.





## కేన్స్ 2026 వేదికపై తారల దుమారం..
# ఈసారి ముచ్చటగా ముగ్గురు!



ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 79వ కేన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు 2026 మే నెలలో అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది భారత్ తరపున రెడ్ కార్పెట్‌పై ఎవరు మెరవబోతున్నారనే ఉత్కంఠకు తెరదించుతూ.. యువ నటి తారా సుతారియా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తన కెరీర్‌లో మొదటిసారి కేన్స్ వేదికపై అడుగుపెడుతున్న తారా.. అక్కడ తన గ్లామర్‌తో దుమారం రేపడానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం తారా వ్యక్తిగత అవకాశంగా కాకుండా.. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ ప్రతిభను చాటిచెప్పే మరో అద్భుతమైన ఛాన్స్ గా మారుతోంది.

తారా సుతారియా అరంగేట్రానికి ప్రధాన బలాన్ని చేకూర్చింది తను నటించిన -టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్- చిత్రం. దర్శకురాలు గీతు మోహన్ దాస్ తెరకెక్కించిన ఈ సినిమా చుట్టూ ఉన్న అంతర్జాతీయ క్రేజ్.. తారాను గ్లోబల్ ఆడియన్స్‌కు మరింత చేరువ చేసింది. ఇప్పటికే గీతు మోహన్ దాస్ వంటి ప్రతిభావంతులైన దర్శకుల నుండి ప్రశంసలు అందుకున్న తారా.. కేన్స్ వేదిక ద్వారా తన నటనా సామర్థ్యాన్ని.. ఫ్యాషన్ సెన్స్‌ను ప్రపంచానికి పరిచయం చేయబోతోంది. ప్రస్తుతం తారా చేతిలో ఉన్న అంతర్జాతీయ ప్రాజెక్టుల దృష్ట్యా.. ఈ ప్రదర్శన తారా కెరీర్‌ను మలుపు తిప్పే -స్ట్రాటజిక్ మైలురాయి-గా మారనుంది. ఈ ఏడాది కేన్స్ వేదికపై తారా సుతారియా ఒంటరిగా కాకుండా.. మరో ఇద్దరు దిగ్గజ సుందరీమణులతో కలిసి సందడి చేయబోతుండటం విశేషం. దశాబ్దాలుగా కేన్స్ రెడ్ కార్పెట్‌కు చిరునామాగా మారిన ఐశ్వర్య రాయ్ బచ్చన్ .. గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా స్థిరపడిన అలియా భట్ కూడా ఈ వేడుకలో పాల్గొనే అవకాశం ఉంది. తారా వంటి వర్ధమాన నటి.. ఐశ్వర్య - అలియా వంటి సీనియర్ తారలతో కలిసి ఒకే వేదికను షేర్ చేసుకోవడం భారతీయ సినిమా పవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో చాటి చెప్పడమే అవుతుంది. ముచ్చటగా ముగ్గురు భారతీయ భామలు అక్కడ చేసే హంగామా కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.గత దశాబ్దాన్ని పరిశీలిస్తే.. కేన్స్ వేదికపై భారతీయ నటీమణుల ఆరంగేట్రం నిరంతరం కొనసాగుతూనే ఉంది. 2018లో కంగనా రనౌత్, 2019లో ప్రియాంక చోప్రా, 2023లో సారా అలీ ఖాన్, మృణాల్ ఠాకూర్ .. 2025లో అలియా భట్, జాన్వీ కపూర్ వంటి వారు తమదైన ముద్ర వేశారు. ఈ క్రమంలో 2026లో తారా సుతారియా రాక.. బాలీవుడ్ నుండి గ్లోబల్ మార్కెట్‌లోకి కొత్త తరం తారల్లో ఉత్సాహం నింపుతోంది. ఒకప్పుడు కేవలం కొద్దిమందికి మాత్రమే పరిమితమైన ఈ వేదిక.. ఇప్పుడు ప్రతిభావంతులైన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతుండటం శుభపరిణామం. ూశ్రీంశీ =ఝఎ - ప్రచార చిత్రాల విషయంలో ఇచ్చిపడేసిన స్టార్ రైటర్! చివరగా.. కేన్స్ వంటి ఉత్సవాలు కేవలం సినిమా ప్రదర్శనలకు మాత్రమే పరిమితం కాకుండా.. ఒక భారీ ఫ్యాషన్ .. బిజినెస్ నెట్‌వర్కింగ్ వేదికలుగా రూపాంతరం చెందాయి. తారా సుతారియా లాంటి తారలు అంతర్జాతీయ వేదికలపై మెరిసినప్పుడు.. అది మన సినిమాల కమర్షియల్ వ్యాల్యూను పెంచడంతో పాటు అంతర్జాతీయ నిర్మాణ సంస్థలతో ఒప్పందాలకు దారితీస్తుంది. ఈ మే నెలలో కేన్స్ రెడ్ కార్పెట్‌పై తారా సుతారియా సృష్టించబోయే ఆ -గ్లామర్ మ్యాజిక్- భారతీయ చలనచిత్ర రంగానికి మరింత ప్రచారాన్ని తెస్తుందనడంలో సందేహం లేదు. ఎవరు ఈ మెరుపు తీగలు? అంటూ హాలీవుడ్ దర్శకనిర్మాతలు, హీరోలు వెతికే ఈ వేదికపై తారా కోసం కూడా ద్వారాలు తెరుచుకుంటాయేమో చూడాలి.. ఐశ్వర్యారాయ్ కి అప్పట్లో హాలీవుడ్ నుంచి ఎలాంటి అవకాశాలు వెల్లువెత్తాయో ఇప్పుడు తారా సుతారియాకూ కూడా అలానే అవకాశాలు వెల్లువెత్తే అవకాశం లేకపోలేదు.

# రాకా: బన్నీ ప్లానే వేరు..
# అప్పుడే ట్రెండ్ సెట్టర్ గా..




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి తన లుక్ తోనే సంచలనం సృష్టిస్తున్నారు. పుష్ప 2 వంటి భారీ విజయానంతరం ఆయన నుంచి వస్తున్న కొత్త ప్రాజెక్ట్ రాకా ఇప్పటికే హాట్ టాపిక్ గా మారింది. టైటిల్ పోస్టర్ విడుదలతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. రాకా ఫస్ట్ లుక్ ను సాధారణంగా విడుదల చేయకుండా, ప్రత్యేకంగా ప్లాన్ చేయడం విశేషం. పోస్టర్ లో డార్క్ అండ్ ఇంటెన్స్ కలర్ టోన్‌తో మేకర్స్ కొత్త ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. హీరో లుక్ ను పూర్తిగా రివీల్ చేయకపోయినా, బ్యాక్ డ్రాప్ లో కనిపించే ఎలిమెంట్స్.. సినిమా భారీ యాక్షన్ డ్రామాగా ఉండబోతుందని క్లారిటీ ఇస్తున్నాయి. రాకా అనే టైటిల్ కూడా మాస్ ఫీల్ ను కలిగిస్తూ, సినిమాలో ఉన్న రగ్డ్ ఎమోషన్ ను హైలైట్ చేస్తోంది. ఇక ప్రాజెక్ట్ లో అత్యంత చర్చనీయాంశంగా మారింది అల్లు అర్జున్ లుక్. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. సినిమాలో ఆయన సగం మనిషి సగం తోడేలు తరహా గెటప్ లో కనిపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇది కేవలం మేకోవర్ మాత్రమే కాకుండా, కథలో కీలకమైన అంశంగా ఉండబోతుందని టాక్. ఆ కాన్సెప్ట్ ద్వారా దర్శకుడు అట్లీ కుమార్ మరోసారి కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఆ లుక్ కోసం అల్లు అర్జున్ పడుతున్న కష్టం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. రోజూ 3 నుంచి 4 గంటల పాటు మేకప్, స్టైలింగ్, డిటైలింగ్ కోసం సమయం కేటాయిస్తున్నారని సమాచారం. ఒక భారీ హిట్ తర్వాత సాధారణంగా నటులు కంఫర్ట్ జోన్ లోకి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, అల్లు అర్జున్ మాత్రం తనను తాను కొత్తగా మలుచుకునే ప్రయత్నం చేస్తుండటం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇదే కారణంగా రాకాపై ఎక్స్పెక్టేషన్స్ మరింత పెరుగుతున్నాయి. ప్రతి సినిమాతో కొత్తగా కనిపించాలనే ఆయన ప్రయత్నం క్లియర్ గా కనిపిస్తోంది. ఇప్పటికే బన్నీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా టీమిండియా క్రికెటర్ హార్దిక్ పాండ్య.. సినిమాలోని సిగ్నేచర్ హ్యాండ్ జెష్చర్ ను రీక్రియేట్ చేయడం మరింత హైలైట్ గా మారింది. దీంతో ఫ్యాన్స్‌లో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇక నిర్మాణ పరంగా కూడా రాకా భారీ ప్రాజెక్ట్ గా రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్.. దాదాపు రూ.800 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఆ సినిమా, భారతీయ సినీ చరిత్రలో అత్యంత కాస్ట్లీ చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.. మొత్తానికి, టైటిల్ పోస్టర్ తోనే భారీ బజ్ సృష్టించిన రాకా, విడుదలకు ముందే ట్రెండ్ సెట్టర్ గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. బన్నీ కొత్త లుక్, అట్లీ డైరెక్షన్, భారీ బడ్జెట్ అన్నీ కలిసి సినిమాను మోస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గా మార్చుతున్నాయి.



# స్టన్నింగ్ లుక్‌లో మెరిసిన నోరా ఫతేహి





బాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ నోరా ఫతేహి తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తోనే కాకుండా, బోల్డ్ అండ్ గ్లామరస్ ఫ్యాషన్ సెన్స్‌తో కూడా నోరా ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటుంది. ఈసారి బ్లాక్ కలర్ షార్ట్ డ్రెస్సులో ఆమె ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఫిదా చేస్తున్నాయి. అందానికే అందం అనేంతగా ఆమె ఈ ఫొటోల్లో మెరిసిపోతోంది. నోరా ఫతేహి తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే, ఆమె అందం మునుపటి కంటే రెట్టింపు అయినట్లు అనిపిస్తోంది. బ్లాక్ కలర్ డారెన్ షార్ట్ డ్రెస్సులో ఆమె అత్యంత ఆకర్షణీయంగా కనిపించింది. ఆ డ్రెస్సుపై ఉన్న స్టైలిష్ జాకెట్, దానికి తగ్గట్టుగా వేసుకున్న చైన్ నెక్లెస్ ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేశాయి. కుర్చీపై కూర్చుని ఆమె ఇచ్చిన బోల్డ్ అండ్ గ్లామరస్ పోజులు కుర్రకారును కట్టిపడేస్తున్నాయి. ఈ ఫోటోషూట్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది. నోరా ఫతేహి అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఆమె అదిరే డ్యాన్స్ మూవ్స్. కానీ, కేవలం డ్యాన్స్ మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ ఆమె తనదైన ముద్ర వేసింది. తరచుగా ట్రెండీ అవుట్‌ఫిట్స్, టైట్ ఫిట్టింగ్ దుస్తులలో, ముఖ్యంగా బోల్డ్ బ్లాక్ డ్రెస్సులలో ఫోటోలను పంచుకుంటూ వైరల్ అవుతుంటారు. ఇక ఆమె ఫ్యాషన్ సెన్స్ ఎప్పుడూ కొత్తగా, స్టైలిష్‌గా ఉంటుంది. అందుకే ఫ్యాషన్ ప్రియులు కూడా ఆమెను ఫాలో అవుతుంటారు. నోరా ఫతేహి తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. 'బాహుబలి' చిత్రంలోని 'మనోహరి' పాటతో ఆమె తెలుగులో భారీ పాపులారిటీ సంపాదించుకున్నారు. ఆ పాటలో ఆమె చూపిన అందచందాలు, డ్యాన్స్ మూవ్స్ ఇప్పటికీ ప్రేక్షకుల మనస్సుల్లో నిలిచిపోయాయి. అలాగే 'టెంపర్' వంటి చిత్రాలలో కూడా ఐటెం సాంగ్స్‌తో అలరించారు. ఇక తెలుగులో ఆమెకు ఉన్న క్రేజ్ కారణంగా, ఆమె పెట్టే ప్రతి పోస్ట్ కూడా ఇక్కడా వైరల్ అవుతూ ఉంటుంది. నోరా పర్ఫెక్ట్ ఫిగర్ మరియు మెరిసే చర్మం ఎప్పుడూ చర్చనీయాంశమవుతుంటాయి. దీని వెనుక ఆమె చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. సమాచారం ప్రకారం, నోరా తన చర్మ సంరక్షణలో మొరాకన్ ఉత్పత్తులను, ముఖ్యంగా '×ఓఅశ్రీ' బ్రాండ్ ను ఇష్టపడతారు. అలాగే, స్కిన్ టైటనింగ్ కోసం లేజర్ పరికరాలను కూడా ఉపయోగిస్తారని అంటుంటారు. ఇక ఆమె ఫిట్‌నెస్ ఫ్రీక్ అని, రోజూ కఠినమైన వ్యాయామాలు చేస్తారని తెలుస్తోంది. ఈ క్రమశిక్షణే ఆమెను ఇంత గ్లామరస్‌గా ఉంచుతోంది. మొత్తానికి, నోరా ఫతేహి తాజా ఫోటోషూట్‌తో మరోసారి తన గ్లామర్ పవర్ చూపించారు. డ్యాన్స్, ఫ్యాషన్ రెండింటిలోనూ అదరగొడుతూ, ఆమె కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. ఆమె రాబోయే ప్రాజెక్టుల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# ఒకే సినిమాతో యూనివర్స్ బిల్డ్..
# మిరాయ్2 పై భారీ ప్లాన్!



టాలీవుడ్‌లో రీసెంట్ గా వచ్చిన పాన్ ఇండియా హిట్స్‌లో మిరాయ్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన ఈ సినిమా, ఇప్పుడు అవార్డ్స్ సర్క్యూట్‌లో కూడా అదే జోరు కొనసాగిస్తూ వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా గద్దర్ తెలంగాణ అవార్డ్స్, ×చీజూ అవార్డ్స్2026లో సాధించిన విజయాలు, ఈ సినిమాకు ఉన్న టెక్నికల్ స్ట్రెంగ్త్‌ను మరోసారి రుజువు చేశాయి. గ్రాండ్ విజువల్స్, హై ఎండ్ ఎఖీశ, కచ్చితమైన ఎగ్జిక్యూషన్ ఇవన్నీ కలిపి ఈ సినిమాను కేవలం కమర్షియల్ హిట్‌గా కాకుండా క్రిటికల్‌గా కూడా నిలబెట్టాయి.ఈ సక్సెస్ కు మెయిన్ రీజన్ డైరెక్టర్ కార్తిక్ ఘట్టమనేని విజన్. విజువల్ నెరేషన్‌లో కొత్తదనం తీసుకురావడం, కథను గ్రాండ్ స్కేల్‌లో ప్రెజెంట్ చేయడం ద్వారా ఆయన టెక్నికల్ బ్రిలియన్స్‌ను చూపించారు. సినిమాటోగ్రఫీ నుండి వీఎఫ్ఎక్స్ వరకు ప్రతి అంశంలో ఉన్న క్వాలిటీ, మిరాయ్‌ను టెక్నికల్‌గా స్టాండౌట్ ఫిల్మ్‌గా మార్చింది. అదే సమయంలో, రూటెడ్ స్టోరీ టెల్లింగ్‌తో కమర్షియల్ ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేయడం ఈ సినిమాను విస్తృత ఆడియెన్స్‌కు చేరువ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో మిరాయ్ సాధించిన సక్సెస్ కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలుగు మాత్రమే కాకుండా ఇతర భాషల్లో విడుదలైన డబ్బింగ్ వెర్షన్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడం, ఈ సినిమాకు ఉన్న యూనివర్సల్ అప్పీల్‌ను చూపిస్తోంది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో పెరుగుతున్న టాలీవుడ్ సినిమాల ప్రభావంలో మిరాయ్ కూడా కీలక పాత్ర పోషించింది. ఈ క్రమంలో హీరో తేజ సజ్జ బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంటున్నారు. యంగ్ హీరోగా పాన్ ఇండియా బ్రాండ్‌ను నిర్మించుకుంటూ, నార్త్ మార్కెట్‌లో కూడా స్ట్రాంగ్ ప్రెజెన్స్ సాధించడం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారింది. ఇండస్ట్రీ ట్రెండ్ పరంగా చూస్తే, మిరాయ్ విజయం సౌత్ డామినేషన్ నెరేటివ్ ను మరింత బలపరుస్తోంది. క్వాలిటీ కంటెంట్, హై ప్రొడక్షన్ వాల్యూస్ ఉంటే భాషా అడ్డంకులు ఉండవన్న విషయాన్ని ఈ సినిమా వ ు ం ో ె ా రి నిరూపించింది. అంతేకాకుండా, మల్టీ లాంగ్వేజ్ రిలీజ్ ద్వారా ఇండియన్ సినిమాలు గ్లోబల్ మార్కెట్ వైపు వేగంగా అడుగులు వేస్తున్న దిశలో కూడా మిరాయ్ ఒక ఉదాహరణగా నిలిచింది. ఈ అన్ని విజయాల మధ్య ఇప్పుడు ప్రధానంగా దృష్టి ఆకర్షిస్తున్నది ఫ్రాంచైజ్ బిల్డింగ్. మిరాయ్ ను కేవలం ఒక సినిమాగా కాకుండా, లాంగ్ టర్మ్ ఫ్రాంచైజ్‌గా డెవలప్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు ఇండస్ట్రీలో బలమైన టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మిరాయ్ పార్ట్2 ప్రీ ప్రొడక్షన్ దశలో ఉండగా, సీక్వెల్‌ను మరింత గ్రాండ్‌గా, విస్తృతమైన యూనివర్స్‌తో తీసుకురావాలనే ఆలోచనలో టీమ్ ఉందని సమాచారం. కథా పరంగా, విజువల్ స్కేల్ పరంగా, అలాగే క్యారెక్టర్ ఎక్స్‌పాన్షన్ పరంగా కూడా మిరాయ్2 మరింత యాంబిషియస్ గా ఉండబోతోందని అంచనాలు పెరుగుతున్నాయి.దీంతో ఇప్పుడందరి దృష్టి మిరాయ్2 పై ఉండగా, ఈ ఫ్రాంచైజ్ ఎంత దూరం వెళ్తుందో అనేది ఆసక్తికరంగా మారింది.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .